నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
శుక్రవారం | జనవరి 31, 2025 | www.navatelangana.com

మిగిలిన సోయా పంట కొనాలి

- ఎమ్మెల్యే తోట లక్ష్మికాంత్‌రావు



నవతెలంగాణ-మద్నూర్

రైతులు పండించిన సోయా పంట మొత్తం కొనుగోలు చేస్తామని ఎమ్మెల్యే తోట లక్ష్మికాంత్‌రావు తెలిపారు. మద్నూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో కొనుగోలు కేంద్రం మూత పడటంతో మద్నూర్, డోంగ్లీ మండలాలకు చెందిన రైతుల యొక్క సోయాబీన్ పంట దాదాపు 8 వేల క్వింటాళ్ల దాకా మిగిలిపోయిన విషయం విధితమే. కాగా గురువారం ఢిల్లీకి వెళ్లి కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి భగీరథ్ చౌదరిని, వ్యవసాయ శాఖ కార్యదర్శి దేవేష్ చతుర్వేదిని కలిసి వినతిపత్రం అందజేశారు. మిగిలిపోయిన సోయా పంటను సైతం కొనుగోలు చేయాలని కోరగా.. వారు సానుకూలంగా స్పందించినట్టు తెలిపారు. ఎమ్మెల్యే వెంట మద్నూర్ పిఏసిఎస్ చైర్మెన్ శ్రీను పటేల్, డోంగ్లీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజు పటేల్ ఉన్నారు.

ఎంపీటీసీ స్థానాలు ఖరారు

- డోంగ్లి కొత్త మండలానికి 5, మద్నూర్‌కు 12 స్థానాలు

నవతెలంగాణ-మద్నూర్

మద్నూర్ ఉమ్మడి మండలంలోని నూతనంగా ఏర్పడ్డ డోంగ్లి మండలానికి ఎంపీటీసీ స్థానాలు ప్రభుత్వం కేటాయించింది. ఉమ్మడి మండలంలో మొత్తం 17 స్థానాలు ఉండగా వీటిలో కొత్త మండలం అయినా డోంగ్లి మండలానికి ఐదు ఎంపిటిసి స్థానాలు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. మద్నూర్ మండలానికి 12 ఎంపీటీసీ స్థానాలు కేటాయించారు.

డోంగ్లి మండలంలో లింబూర్, మోగా, డోంగ్లి, మాదన్ ఇప్పర్గ, సిర్పూర్‌కు కేటాయించారు. అదే విధంగా మద్నూర్ మండలంలో హెచ్ కేలూర్, మద్నూర్ ఒకటి, మద్నూర్ రెండు, మద్నూర్ మూడు, పెద్ద తడుగూర్, కోడిచెర, దన్నూర్, పెద్ద ఎక్లార, లచ్చన్, సుల్తాన్ పేట్ , మేనూర్, పెద్ద షక్కర్గకు ఎంపీటీసీ స్థానాలు కేటాయించారు. ఏవైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని అధికారులు సూచించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత

రాష్ట్రంలో భయంకరమైన రోజులు

- కాంగ్రెస్ దుష్పరిపాలనతో రాష్ట్రం వందేండ్లు వెనక్కు
- అబద్ధాలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారు
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- పథకాలు ఎవరికి అందుతున్నాయో ఎవరికీ తెలియడం లేదని ఎద్దేవ

నవతెలంగాణ-ధర్పల్లి


కాంగ్రెస్ పాలనతో రాష్ట్రంలో భయంకరమైన రోజులు వచ్చాయని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ దుష్పరిపాలన వల్ల తెలంగాణ వందేళ్ల వెనక్కివెళ్లిన పరిస్థితి తలెత్తిందని చెప్పారు. అన్ని రంగాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, అబద్దాలతో సీఎం రేవంత్ రెడ్డి కాలం వెళ్లదీస్తున్నారని విరుచుకుపడ్డారు. అబద్ధం అద్దం ముందు నిలబడితే రేవంత్ రెడ్డి బొమ్మ కనబడుతుందని ఎద్దేవా చేశారు. ప్రజలను మభ్యపెట్టి ఎక్కువకాలం పరిపాలించలేరని స్పష్టం చేశారు. అలవిగాని హామీలిచ్చి ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. నిజామాబాద్ జిల్లా ధర్పల్లిలో ఓ కార్యక్రమానికి హాజరైన ఆమె.. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసీ తెలియక హామీలిచ్చామని స్వయంగా అసెంబ్లీ స్పీకర్ అన్నారని ఎమ్మెల్సీ కవిత గుర్తు చేశారు. 130 ఏళ్ల చరిత్ర ఉన్నదని గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఎలా మోసం చేస్తుందని ప్రశ్నించారు. చేతిలో ఎర్రబుక్కు పట్టికొని దేశమంతా తిరిగే రాహుల్ గాంధీ తెలంగాణ పరిస్థితులపై ఎందుకు మాట్లాడడం లేదని నిలదీశారు. గతంలో తెలంగాణను ఆంధ్రలో కలిపి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు కూడా అదే ఒరవడిని కొనసాగిస్తోందని మండిపడ్డారు.

వివరాలు మెయిన్‌లో..

దారితప్పుతున్న ఖాకీలు

- రెండు నెలల వ్యవధిలో ఏసీబీకి చిక్కిన ఇద్దరు ఎస్ఐలు
- లింగంపేట్ స్టేషన్‌లో లంచం తీసుకుంటూ
- ఇప్పటి వరకు నలుగురు పట్టబడ్డ వైనం
- శాంతిభద్రతలను వదిలి సెటిల్‌మెంట్ దందాకు తెరలేపిన పలువురు పోలీసులు

నవతెలంగాణ-లింగంపేట్



శాంతిభద్రతలను అదుపు చేయాల్సిన పలువురు పోలీసులు దారి తప్పుతున్నారు. నేరాల నియంత్రణకు కృషి చేయాల్సింది పోయి సెటిల్‌మెంట్ దందాలకు తెరలేపు తున్నారు. తమకున్న అధికారాన్ని ఆసరాగా తీసుకొని భయబ్రాం తులకు గురి చేస్తూ.. డబ్బున్న వారికి దాసోహ మవుతూ.. బాధితులను వేధింపులకు గురి చేస్తున్నారు. అనవసర తగాదాల్లో తలదూర్చుతూ అందినకాడికి దండుకుంటు న్నారు. ఈ క్రమంలో ఏసీబీ అధికారులకు పట్టుబడుతూ పోలీస్‌శాఖ ప్రతిష్టను దెబ్బతీస్తున్నారు. కామారెడ్డి జిల్లా లింగంపేట్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఎస్ఐలు రెండు నెలల వ్యవధిలో లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కడం గమనార్హం. కాగా ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇప్పటి వరకు నలుగురు ఎస్ఐలు ఏసీబీ అధికారులకు పట్టుబడటం.. వారు తీసుకుంటున్న లంచాలకు నిదర్శనం. అయితే వెలుగులోకి ఘటనలు కోకొల్లలు.

లింగంపేట్ పోలీస్ స్టేషన్‌లో గతేడాది నవంబర్ 14న ఎస్సై అరుణ్ కుమార్ 20 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. ఈ ఘటన మరవక ముందే తాజాగా బుధవారం లింగంపేట్ ఎస్సై సుధాకర్ నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వినాయక్ నగర్ 12,500 లంచం తీసుకుంటూ ఏసిబి అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా చిక్కారు. రెండు నెలల వ్యవధిలోనే ఇద్దరు ఎస్సైలు ఏసీబీ వలన చిక్కడం జిల్లాలో పోలీస్ శాఖలో కలకలం రేపుతుంది.

బుధవారం ఏసీబీకి పట్టుబడ్డ ఎస్సై సుధాకర్ కామారెడ్డి జిల్లాలోని దోమకొండ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించారు. అనంతరం రామారెడ్డి, నిజాంసాగర్ మండలంలో పనిచేశారు. లింగంపేట్‌లో పనిచేసిన అరుణ్ కుమార్ ఏసీబీ అధికారులకు పట్టుబడడంతో ఆయన స్థానం ఖాళీ అయింది. కాగా ఇక్కడ బాధ్యతలు తీసుకునేందుకు ఎవరూ ఆసక్తి చూపలేరు. వారం రోజుల తర్వాత నిజాంసాగర్‌లో పనిచేస్తున్న సుధాకర్ లింగంపేట ఎస్సైగా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆదేశాల మేరకు నవంబర్ 28న లింగంపేట్ ఎస్సైగా బాధ్యతలు చేపట్టారు.

ఇప్పటి వరకు నలుగురు ఎస్ఐలు

లింగంపేట్ పోలీస్ స్టేషన్ అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మారింది. ఇప్పటివరకు లింగంపేట్ పోలీస్ స్టేషన్ లో నలుగురు ఎస్సైలు ఏసీబీకి చిక్కడం గమనార్హం. మొట్టమొదట శ్రీనివాస్ ఎస్ఐ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు ఆ తర్వాత నాగేంద్ర ఎస్ఐ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డారు. కామారెడ్డి జిల్లాలో ఉమ్మడి జిల్లాలో ఒకే పోలీస్ స్టేషన్లో నలుగురు ఎస్ఐలు ఏసీబీకి పట్టుబడను జిల్లాలో కలకలం రేపుతుంది. పోలీసు వ్యవస్థ ఫ్రెండ్లీ పోలీస్ అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లాల్సిన పోలీసులు ప్రజలతో మమేకమై సన్నిత సంబంధాలు ఏర్పాటు చేసుకొని కాసుల కోసం కక్కుర్తి పడుతూ ఏసీబీకి పట్టుబడుతున్నారు.

ఉద్యోగ బాధ్యతలను శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసులు ప్రజలకు న్యాయం చేయకుండా సివిల్ పంచాయతీల్లో పెద్ద ఎత్తున జోక్యం చేసుకొని సెటిల్మెంట్లలో కీలకపాత్ర పోషిస్తున్నట్లు బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయం ఉన్నత స్థాయి పోలీస్ అధికారులకు సమాచారం ఉన్నా వారు కిందిస్థాయి వారిని అరికట్టలేకపోతున్నట్టు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.



లింగంపేట్ పోలీస్‌స్టేషన్

స్వాతంత్రోద్యమ అమరవీరులకు ఘన నివాళి



ఎస్పీ కార్యాలయంలో..

నవతెలంగాణ-కామారెడ్డి

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగమూర్తులను స్మరించుకుంటూ జిల్లా యంత్రాంగం ఘన నివాళులర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సారథ్యంలో సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి మసూర్ అహ్మద్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

2 నిమిషాలు మౌనం

దేశ స్వాతంత్రం కోసం మహనియులు తమ అమూల్యమైన ప్రాణాలను సైతం పణంగా పెట్టి ,పోరాడి ప్రాణ త్యాగం చేసి అసువులు బాసిన అమరవీరుల జ్ఞాపకార్థం కోసం స్మరించుకొనుటకు గాను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు గురువారం వారికి 2 నిమిషాల మౌనం పాటించినట్టు ఎస్పీ సింధుశర్మ తెలిపారు. కార్యక్రమానికి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మహమ్మద్ అప్సర్, ఆఫీస్ సూపరింటెండెంటులు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్లు తిరుపతయ్య, జార్జ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నవీన్ కుమార్, కృష్ణ, పోలీస్ కార్యాలయం సిబ్బంది, పోలీస్ సిబ్బంది హాజరయ్యారు.

కోడ్ కూసే.. ఫ్లెక్సీ తొలిగే

నవతెలంగాణ-భిక్కనూర్



ఫ్లెక్సీలు తొలగిస్తున్న భిక్కనూర్ జీపీ సిబ్బంది

ఉపాధ్యాయుల, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ అమల్లోకి రావడంతో గ్రామాల్లో రాజకీయ నాయకుల, ప్రజాప్రతినిధుల ఫ్లెక్సీలను తొలగించారు. గురువారం భిక్కనూరు పట్టణ కేంద్రంలో ప్రజా ప్రతినిధుల ఫ్లెక్సీలను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శి మహేష్ గౌడ్ పంచాయతీ సిబ్బంది చేత తొలగింపజేశారు. అదే విధంగా పెద్ద మల్లారెడ్డి గ్రామంలో సైతం పంచాయతీ కార్యదర్శి లక్ష్మి పంచాయతీ సిబ్బందితో తొలగించారు. ఎలక్షన్ కోడ్ ముగిసే వరకు ప్రజాప్రతినిధులు ఎలాంటి ఫ్లెక్సీలను ఏర్పాటు చేయవద్దని, ఎన్నికలు ప్రశాంతంగా జరిగే విధంగా అధికారులకు సహకరించాలని కోరారు.

420 హామీలకు 420 రోజులు

- అబద్దాలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం
- అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్ గుప్త

నవతెలంగాణ-కంఠేశ్వర్



గాంధీ విగ్రహానికి నివాళి అర్పించి వినతి ఇస్తున్న బిగాల

ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ.. అమలుకు సాధ్యం కాని 420 హామీలు ఇచ్చి గద్దెనెక్కి 420 రోజులు అయినట్టు అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్త తెలిపారు. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గురువారం నగరంలోని గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహానికి నివాళులర్పించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. '2023 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ పార్టీ ఎన్నో అలవిగాని హామీలను ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేసింది. డిక్లరేషన్ల పేరుతో, హామీల పేరుతో, గ్యారంటీల పేరుతో 420 బూటకపు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది. వంద రోజుల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తామని చెప్పి.. 420 రోజులైనా హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. 6 గ్యారెంటీ ల పేరుతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను ముప్పు తిప్పలు పెడుతున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తో పాటు కాంగ్రెస్ నేతలంతా అబద్ధాలు చెప్పి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదంటూ అబద్ధాలు చెబుతున్నారు. 2021 లోనే కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో బట్టి విక్రమార్క పాల్గొన్నట్టు గుర్తు చేశారు. తెలంగాణ యువతకు రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి రాహుల్ గాంధీ మొహం చాటేసారు. ఇక్కడున్న రేవంత్ ప్రభుత్వం మాత్రం ఉద్యోగాలు ఇవ్వండని అడిగిన నిరుద్యోగులను తీవ్రంగా కొట్టి జైల్లో వేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకొచ్చి 420 రోజులు దాటుతున్న నాలుగో వంతు ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2 లక్షలకు పైగా ఉద్యోగాలు ఇచ్చాము. కెసిఆర్ ప్రభుత్వంలో ఇచ్చిన నోటిఫికెషన్స్ ని, కోట్ల ప్రజా ధనంతో సభలు పెట్టి తామే ఇచ్చినట్టు అబద్దాలు పలికి ఇప్పటి వరకు వారికీ జాయినింగ్ ఆర్డర్స్ కూడా ఇవ్వలేదు. కాంగ్రెస్ అధికారంలోకొచ్చిన వంద రోజుల్లో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని చేయలేదు, మోసపోయిన ప్రజల తరుపున టిఆర్ఎస్ పోరాటం చేస్తే 8 నెలలకు కొందరికి మాత్రమే రుణ మాఫీ చేశారని' అన్నారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం చిన్నాభిన్నం అవుతుందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అన్నం పెట్టే రైతన్న ఆత్మహత్యలు చేసుకుంటున్నా.. రైతుబంధు ఇప్పటివరకు పడలేదని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ నగర మేయర్ దండు నీతు కిరణ్, మాజీ నుడా చైర్మన్ చామకూర ప్రభాకర్ రెడ్డి, నగర అధ్యక్షులు సిర్ప రాజు,సత్యప్రకాశ్, దండు శేఖర్,నవీద్ ఇక్బాల్, మాజీ కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిరుత దాడిలో లేగదూడ మృతి

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని లింగంపల్లి గ్రామ అటవీ ప్రాంతంలో పెద్ద వాగు సమీపంలో బుధవారం రాత్రి చిరుత లేగ దూడపై దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందింది. వివరాల్లోకి వెళ్తే.. కాగా బాధితుడు స్థానిక అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. అదేవిధంగా పశువైద్యాధికారులకు సమాచారం అందించారు. అటవీ శాఖ సెక్షన్ అధికారి వినోద్, బీట్ ఆఫీసర్లు లింగయ్య, చంద్రశేఖర్‌తో పాటు అటవీ సిబ్బంది పశు వైద్య సిబ్బంది అక్కడికి చేరుకొని పరిసర ప్రాంతాలు పరిశీలించారు. చిరుత పులి సంచరించడంతో రాత్రివేళ పంట పొలాలకు వెళ్లేవారు పశువుల కాపర్లు భయభ్రాంతులకు గురవుతున్నారు.

భార్యను హత్య చేసిన భర్త

నవతెలంగాణ-రెంజల్



స్వర్ణలత(ఫైల్)

అనుమానం పెనుభూతమైంది. భార్యపై అనుమానంతో ఆమెను హత్య చేసి ఎవరికీ తెలియకుండా దగ్గర్లోని చెరువులో పడేశాడో భర్త. ఈ ఘటన రెంజల్ మండలంలోని బోర్గం గ్రామంలో గురువారం వెలుగుజూసింది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం బోర్గం గ్రామానికి చెందిన చీరడి పోతున్న, స్వర్ణలత (36) భార్యభర్తలు. 17 ఏండ్ల క్రితం వివాహం జరగగా వీరికి ముగ్గురు పిల్లలు హర్షిత (15), నిహారిక (12), అజయ్ (10) ఉన్నారు. కాగా స్వర్ణలత వేరే వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగిస్తుందని అనుమానంతో కొద్దిరోజులుగా భార్యభర్తలకు గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో బుధవారం సైతం భార్యతో పొలం వద్ద గొడవకు దిగినట్టు సమాచారం. ఈ క్రమంలో మాటమాట పెరిగి ఆమెను హత్య చేసి చెరువులో పడేసినట్టు పోలీసులు తెలిపారు. గురువారం ఆమె మృతదేహం చెరువులో నుంచి పైకి తేలింది. మృతురాలి కుటుంబీకుల ఫిర్యాదు మేరకు భర్త పోతన్నపై కేసు నమోదు చేసినట్టు బోధన్ రూరల్ సీఐ విజయబాబు తెలిపారు. కాగా నిందితుడు పోలీసులకు లొంగిపోవడంతో రిమాండ్‌కు తరలించినట్టు తెలిపారు.

చెరుకు రైతులకు సహకరించాలి

- చెరుకు అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు
- ఎంతో మందితో కొట్లాడితే సీడీసీ పదవి ఎల్లారెడ్డికి వరించినట్టు వెల్లడి

నవతెలంగాణ-సదాశివనగర్



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

మండలం లోని మర్కల్ అశోక్ గార్డెన్స్‌లో చెరుకు అభివృద్ధి కమిటీ (సీడీసీ) ప్రమాణ స్వీకారం గురువారం నిర్వహించారు. ముఖ్య అతిథి గా గురువారం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ హాజరయ్యారు. చైర్మనగా ఇర్షాద్‌ఉద్దీన్, డైరెక్టర్లుగా ఆకిటి పీర్ రెడ్డి, గడ్డం నరేందర్ రెడ్డి.. మదన్ మోహన్ ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్థానికంగా ఫ్యాక్టరీ ఎల్లారెడ్డి నియోజకవర్గంలో ఉంటుంది కానీ ఎప్పుడు కూడా ఎల్లారెడ్డి నియోజక వర్గానికి సంబంధించిన ఏ ఒక్క నాయకుడు కూడా దీనికి చైర్మన్ కాలేదని తెలిపారు. దీని కోసం 9 నెలలుగా సీఎం, మంత్రితో వ్యక్తిగతంగా మాట్లాడి ఎంతో మందితో కొట్లాడితే ఈ పదవి వచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వాలు నియోజకవర్గాన్ని 10 యేండ్లు వెనకకి నెట్టేసిందని, ఇప్పుడిప్పుడే దారిలో పెడుతున్నామని తెలిపారు.

చెరుకు రైతులకు ఎటువంటి ఇబ్బంది లకు గురి కాకుండా అన్నీ విధాలుగా రైతులకు సహకరించాలని చైర్మన్ , గాయత్రి షుగర్స్ యాజమాన్యానికి తెలిపారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జూకంటి సంగారెడ్డి, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు బొంబోతుల లింగాగౌడ్ ఎ ఎం.సి చైర్మన్ సంగ్యానాయకు సింగిల్ విండో చైర్మన్ లు మర్రి సదాశివారెడ్డి , తిపిరిశెట్టి గంగాధర్ ఎస్సీ జిల్లా విభాగం అధ్యక్షుడు మద్దెల బాగయ్య, మాజీ ఎం.పి.పి లు గాదారి శ్రీనివాస్ రెడ్డి, రుపెందర్ రెడ్డి తూర్పు రాజులు, మాజీ సర్పంచ్‌లు కాంగ్రెస్ పాల్గొన్నారు.

ఐక్య కృషితో కుష్టును అంతం చేద్దాం



నిజాంసాగర్‌లో ప్రతిజ్ఞ

నవతెలంగాణ-నిజాంసాగర్/తాడ్వాయి/భిక్కనూర్

కుష్టి వ్యాధిని అంతం చేయడానికి ఐక్యంగా కృషి చేద్దామని నిజాంసాగర్ మండల వైద్యాధికారి రోహిత్ తెలిపారు. కుష్టి వ్యాధి దాని లక్షణాలు, నివారణ అలాగే చికిత్స గురించి కమ్యూనిటీలకు అవగాహన కల్పించేందుకు జనవరి 30 నుండి ఫిబ్రవరి 13 వరకు గ్రామస్థాయిలో స్పార్ష్ లేప్రసి అవేర్నెస్ క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కుష్టి వ్యాధికి అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో మల్టి డ్రగ్ థెరపీ ఉచితంగా లభిస్తుందని తెలిపారు. ఎవరికైనా రంగు మారిన చర్మం గానీ తిమ్మిరి లేదా చేతులు, కాళ్లలో బలహీనతను గమనించినట్లయితే వెంటనే వైద్య సహాయం తీసుకోవాలని ఆయన తెలిపా రు. సాధారణ సంపర్కం ద్వారా కుష్టి వ్యాధి వ్యాపించదని కుష్టి వ్యాధి బాధిత వ్యక్తులపై అపోహాలు కలాంకం వివక్షను విచ్చినం చేద్దామని తెలిపారు. ఏదైనా సమాచారం కోసం పీహెచ్‌సీని సంప్రదిం చాలని సూచించారు.

కుష్టు వ్యాధి నిర్మూలనపై ప్రతిజ్ఞ

తాడ్వాయి : కుష్టు వ్యాధి నిర్మూలనపై మండలంలో గురువారం ప్రతిజ్ఞ చేశారు. శరీరం స్పర్శ లేకుండా ఉంటే సమీప ఆస్పత్రుల్లో పరీక్షలు చేయించుకోవాలని మొదటి దశలోనే గుర్తించి మందులు వాడినట్లయితే వ్యాప్తి చెందదని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం సంతోషిమాత, ఆశా కార్యకర్తలు సుజాత, స్వప్న, జ్యోతి, పాల్గొన్నారు.

భిక్కనూర్ : కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల వివక్ష చూపరాదని, కుటుంబ సభ్యుల లాగా భావించాలని మెడికల్ అధికారి దివ్య సూచించారు. గురువారం భిక్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే మండలంలోని బస్వాపూర్, కాచాపూర్, పెద్ద మల్లారెడ్డి, తిప్పాపూర్, రామేశ్వర్ పల్లి, జంగంపల్లి, ఆయా గ్రామాలలో ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.

ఆగి ఉన్న కారును ఢీ కొట్టిన కంటైనర్



నవతెలంగాణ-బాల్కొండ

బాల్కొండ మండల కేంద్రం వద్ద జాతీయ రహదారి 44 పై గురువారం ఆగి ఉన్న కారును వెనుక నుంచి కంటైనర్ ఢీ కొట్టింది. మహబూబ్ నగర్ జిల్లా ఆత్మకూరుకు చెందిన నాగన్న, కుర్మన్న లు నిర్మల్ వెళ్తుండగా బాల్కొండ వద్ద జాతీయ రహదారిపై కారు నిలిపివేశారు. వెనుక వైపు నుంచి ఓ కంటైనర్ వాహనం ఆగి ఉన్న కారును ఢీకొట్టింది. దీంతో కారులో ఉన్న డ్రైవర్ కుర్మన్న, నాగన్నకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ ఘటనతో ఎన్‌హెచ్-44పై అరగంట పాటు ట్రాఫిక్ స్తంభించింది. ఘటనా స్థలానికి 108 సిబ్బంది వచ్చి క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

సెపక్ తక్రాలో జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన ప్రెసిడెన్సి పాఠశాల విద్యార్థినీ లాస్యశ్రీ

నవతెలంగాణ-మోపాల్



మోపాల్ గ్రామ శివారులో గల ప్రెసిడెన్సి ఉన్నత పాఠశాల నుండి బదావత్ లాస్య శ్రీ 'సెపక్ తక్రా' 68 వ జాతీయ స్థాయి క్రీడాపోటీల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనీ విజయవాడలో ఈనెల 24వ తారీఖు నుండి 27వ వరకు నిర్వహించారు. ఈ పోటీల్లో లాస్య అద్భుత ప్రతిభ కనబరిచి ధ్రువపత్రాన్ని పొందింది. లాస్యశ్రీకి పాఠశాల డైరెక్టర్ నల్ల శ్రావ్య అభినందించారు. అలాగ చైర్మన్ శమంతా మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థుల మానసిక వికాసానికి ఇంతగానో తోడ్పడుతాయని ఆమె తెలిపారు. పాఠశాల ప్రధానాచార్యులు పవన కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్ లక్ష్మణ్, జ్యోతి, ఉపాధ్యాయులు అభినందించారు.

జంతు సంరక్షణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న వెటర్నరీ వైద్యులు

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రతి పౌరుడు పర్యావరణాన్ని రక్షించడం, మెరుగుపరచడం, జీవుల పట్ల కరుణ చూపడం కర్తవ్యం అని ఏరియా వెటర్నరీ వైద్యులు ఎం.జియావుద్దీన్ అన్నారు. ఈ విషయంలో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పశు వైద్య , పశుసంవర్ధక శాఖ రాబిస్ వ్యతిరేక టీకా, జంతు సంక్షేమ అవగాహన శిబిరాన్ని గురువారం నిర్వహించారు.. 42 పెంపుడు కుక్కలు, వీధి కుక్కలకు ఏఆర్‌వి వ్యాక్సిన్ వేయించారు. పెంపుడు జంతువుల యజమానులు, పశువుల పెంపకందారులు, సామాజిక కార్యకర్తలు, జంతు ప్రేమికులు పాల్గొని జంతువులపై క్రూరత్వాన్ని నివారించడం, గోవధ చట్టం, జంతు బలులను నిషేధించడం, వీధి జంతువులకు ఆహారం ఇవ్వడం, సంరక్షణ చేయడం, పెంపుడు జంతువుల దుకాణం, సంతానోత్పత్తి నియమాలు, జంతు రవాణా నిబంధనలు, జంతువుల రక్షణ, సంరక్షణ నిబంధనలు వివరించారు. కార్యక్రమంలో వెటర్నరీ వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల


మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్‌లో నిర్వహిస్తున్న భవన నిర్మాణ కార్మికులకు నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల గురువారం సంఘీభావం తెలిపి మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వంలో కార్మికులకు అన్ని సౌకర్యాలు కల్పించారని, తెలంగాణ వచ్చిన తర్వాత ముందుగా కార్మికులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూసేందుకు మాజీ ముఖ్యమంత్రి ఎంతో కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో మాజీ నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సత్యప్రకాష్, దండు శేఖర్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గద్దర్‌పై చేసిన వ్యాఖ్యలను ఉపసరించుకోవాలి

నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వినోద్


మాట్లాడుతున్న రూరల్ యూత్ కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ప్రజా గాయకుడు గద్దర్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన ఉచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలాని నిజామాబాద్ రూరల్ యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సొప్పరీ వినోద్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ 1969 నుండి తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొని తన గళాన్ని వినిపించిన కళాకారుడు తెలంగాణ ప్రజాకవి గద్దర్ అని తెలిపారు. తెలంగాణ ప్రజలు నైతిక విలువలను కాపాడుకుంటూ బడుగు బలహీన వర్గాలకు అండగా నిలబడి అనేక ఉద్యమాల పోరాటాల్లో పాల్గొన్న పోరాటయోధుడని అన్నారు. ఇలాంటి చరిత్ర కలిగిన గద్దర్ పై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలు ఎంత మాత్రం తగదని అన్నారు. తక్షణమే తెలంగాణ ప్రజాకవి గద్దర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకొని గద్దర్ కుటుంబ సభ్యులకు వారి అభిమానులకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి అని డిమాండ్ చేశారు. లేకుంటే బండి సంజయ్ ఇంటిని ముట్టడిచేస్తా మని తెలిపారు. కార్యక్రమంలో జక్రాన్ పల్లి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మున్నూరు ప్రణయ్, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరికలు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 35వ డివిజన్ నుండి నరేష్ ఆధ్వర్యంలో నిజామాబాద్ మాజీ శాసనసభ్యులు గణేష్ బిగాల నేతృత్వంలో వందమందికి పైగా యువకులు గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత కెసిఆర్ ప్రభుత్వం చేసిన కార్యక్రమాలు పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం చేయకపోవడంతో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వం రావాలని చేరినట్లు తెలిపారు.

బీఎడ్ పరీక్షల ఫీజు నోటిఫికేషన్ విడుదల

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని బిఎడ్ రెండవ సంవత్సరం మూడో సెమిస్టర్ (రెగ్యులర్) చదువుతున్న విద్యార్థులు పరీక్ష ఫీజు 8-2-2025 వరకు చెల్లించ వచ్చని, 100 రూపాయల అపరాధ రుసుముతో 10-2-2025 వరకు చెల్లించ వచ్చునని తెలంగాణ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ డాక్టర్ ఎం అరుణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.పూర్తి వివరాలు తెలంగాణ వర్సిటీ వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందని కంట్రోలర్ పేర్కొన్నారు.

వేతనాల విడుదలకు కృషిచేయండి

- కలెక్టర్‌కు ఉపాధి సిబ్బంది వినతి

నవతెలంగాణ-నిజామాబాద్/బాల్కొండ

మూడు నెలలుగా వేతనాలు రాకపోవడం మూలంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా మని ఉపాధి సిబ్బంది కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, డిఆర్డిఓ సాయిగౌడ్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు కంప్యూటర్ ఆపరేటర్లు ఇంజనీరింగ్ కన్సల్టెంట్లు ఏపీవోలు, జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది పాల్గొన్నారు. మంత్రి, ప్రభుత్వంతో మాట్లాడి వెంటనే వేతనాలు విడుదలకోసం ప్రత్యేక చొరగా తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. కలెక్టర్ స్పందిస్తూ మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారని అన్నారు.


నిజామాబాద్: కలెక్టర్‌కు వినతి అందజేస్తున్న ఉపాధి సిబ్బంది



బాల్కొండలో..

బాల్కొండ: మూడు నెలలుగా జీతాలు లేక కుటుంబం పస్తులు ఉండే పరిస్థితి ఏర్పడిందని ఉపాధి హామీ పథకం సిబ్బంది ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు రాక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తక్షణమే ప్రభుత్వం స్పందించి పెండింగ్ జీతాలను చెల్లించాలని గురువారం ఉపాధి హామీ పథకం సిబ్బంది మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఫీల్డ్ అసిస్టెంట్స్, టెక్నికల్ అసిస్టెంట్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, ఏపీవో లకు గడిచిన మూడు నెలలుగా జీతాలు చెల్లించలేదని నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఆత్మీయ భరోసా పథకం కోసం పండుగలు, సెలవులు అనకుండా రాత్రింబవళ్లు కష్టపడి పని చేశామని అన్నారు. మూడు నెలలు జీతాలు ఇవ్వక పోవడం వల్ల కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితులు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ జీతాలను తక్షణమే చెల్లించాలని తెలిపారు. ప్రతి నెల ఒకటో తేదీన జీతం ఇవ్వాలని, సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు.

ఇద్దరు గంజాయి సరఫరాదారుల అరెస్టు

నవతెలంగాణ-ఆర్మూర్

నిర్మల్ నుండి ఆర్మూర్ వైపు ఎండు గంజాయితో వస్తున్న ఇద్దరిని జాతీయ రహదారి 44 పోచంపాడు వద్ద అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ స్టీవెన్ సన్ గురువారం తెలిపారు. ఎస్సై చంద్రమౌళి సిబ్బందితో కలిసి రూట్ వాచ్ నిర్వహిస్తుండగా నేరడిగొండ మండలంలోని లింగట్ల గ్రామానికి చెందిన సబ్లె ప్రకాష్, బరదవల్ గవస్కర్‌లు కలిసి ద్విచక్ర వాహనంపై ఎండు గంజాయిని రవాణా చేస్తుండగా ఎక్సైజ్ అధికారులు తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనంపై ఉన్న సంచిలో ఎండు గంజాయి లభించిందని తెలిపారు. వీరిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరేడుగొండ (ఆదిలాబాద్ జిల్లా) నుండి గుర్తు తెలియని వ్యక్తుల నుండి కొనుగోలు చేసి ఎక్కువ ధరకు పోచంపాడ్‌లో యువకులకు విక్రయిస్తున్నా మని తెలిపారన్నారు. వారి వద్దనుండి (1.300) కేజీల ఎండు గంజాయిని, ఒక బజాజ్ పల్సర్ బైక్, రెండు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకొని ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు.


మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ స్టీవెన్ సన్

ఆదిలాబాద్ నుండి ఎండు గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న నేరస్థులపై గట్టి నిఘా ఏర్పాటు చేసినట్టు సీఐ స్టీవెన్సన్ తెలిపారు. ఈ దా డిలో ఎస్సై చంద్రమౌళి సిబ్బంది సాయిలు, వికాస్ గౌడ్, సందీప్, నరేష్, ధర్మేందర్, శ్రీనివాస్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని మహార్యాలీ

- మండల కేంద్రంలో మాదిగల ఐక్యత మహా ర్యాలీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పును అనుసరించి ఎస్సీ వర్గీకరణ తక్షణమే అమలు చేయాలని విజ్ఞప్తి చేస్తూ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ ఆంజనేయులుకు గురువారం వినతి పత్రం అందజేశారు. అంతకుముందు మాదిగ సంఘ భవనం నుండి 63వ జాతీయ రహదారి గుండా మాదిగల ఐక్యత మహా ర్యాలీని నిర్వహించారు. స్థానిక గ్రామపంచాయతీ ఎదురుగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జ్ వెంకటస్వామి మాదిగ, జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కనక ప్రమోద్ మాదిగ మాట్లాడుతూ 2024 ఆగస్టు 1న సుప్రీంకోర్టు ధర్మాసనం ఆయా రాష్ట్రాలు ఎస్సీ వర్గీకరణ చేసుకోవడానికి అధికారం ఉందని తీర్పు ఇచ్చిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో తక్షణమే ఎస్సీ వర్గీకరణ చేపడతామని మాట ఇచ్చి నాలుగు నెలలు గడిచిందని అన్నారు. వర్గీకరణ చేయకపోవడం తో మాదిగ, మాదిగ ఉప కులాలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాలలో న్యాయం జరగడం లేదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్సీ వర్గీకరణ చేపట్టి మాదిగ, మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో ఫిబ్రవరి 7న జరగబోతున్న 'వేల గొంతుకలు... లక్ష డప్పులు' భారీ సంస్కృతిక మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి బాల్కొండ నియోజవర్గ ఇంచార్జి మంద ప్రభాకర్, నియోజవర్గ కార్యవర్గ సభ్యులు భూమేశ్వర్ భూమన్న, కమ్మర్ పల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కిషోర్ మాదిగ, కమ్మర్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య మాదిగ, కమ్మర్ పల్లి మాజీ ఎంపీటీసీ సభ్యులు మైలారం సుధాకర్, కొంటి కంటి నరేందర్ మాదిగ, చిన్న గంగాధర్ మాదిగ, మండలంలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన మాదిగ సోదరులు, సోదరిమణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మహా ర్యాలీలో నిర్వహిస్తున్న మాదిగల ఐక్యత నాయకులు

క్రీడా పోటీలకు సహకారం ఆదర్శనీయం

- ప్రముఖ పారిశ్రామిక వేత్త ఏనుగు దయానంద్‌రెడ్డి జన్మదినం పురస్కరించుకొని క్రీడా పోటీలు

నవతెలంగాణ-ముప్కాల్

ప్రముఖ పారిశ్రామిక వేత్త, చిట్టాపూర్ వాస్తవ్యులు ఏనుగు దయానంద్ రెడ్డి జన్మదినం పురస్కరించుకుని కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలను గురువారం మండల కేంద్రంలోని 'భూదేవ్ ఇండోర్ స్టేడియం'లో ప్రారంభించారు. ఈ సందర్భంగా క్రీడాకారుల మధ్య ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం క్రీడల నిర్వహణలో భాగంగా

ముఖ్యఅతిథిగా హాజరైన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, తెలుగు టైటాన్స్ కోచ్ జగ్మోహన్ మాట్లాడుతూ ఏనుగు దయానంద్ క్రీడల నిర్వహణకోసం ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాల విద్యార్థులకు ఎన్నో విధాలుగా సహాయ సహకరలు అందించారని కొనియాడారు. కార్యక్రమ ంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు అంద్యాల లింగ య్య, కె.గంగా ధర్ రెడ్డి, గ్రామాభి వృద్ధి కమిటీ అధ్యక్షులు సిద్ధ రమేష్, రిటైర్డ్ వ్యాయమ ఉపాధ్యా యులు ఉమామ హేశ్వరరావు, ముప్కాల్ స్పోర్ట్స్ అకా డమీ సభ్యులు అంజయ్య, గోపీనాథ్, వ్యాయమ ఉపాధ్యాయులు రాజ్ కుమార్, మల్లేష్ గౌడ్, ప్రసాద్, సంజీవ్, భూపతి, మధు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామపరిరక్షణ సమితి సభ్యులు పాల్గొన్నారు..


కేక్ కట్‌చేస్తున్న ఏనుగు దయానంద్‌రెడ్డి

కాలువ సరిహద్దు అక్రమ నిర్మాణాలను పరిశీలించిన సబ్ కలెక్టర్



నవతెలంగాణ-కోటగిరి (పోతంగల్)

మండల కేంద్రంలో అక్రమంగా నిజాంసాగర్ కెనాల్ సరిహద్దులోని నిర్మాణాలను సబ్ కలెక్టర్ వికాస్ మహతో, తహసీల్దార్ గంగాధర్‌తో కలిసి గురువారం పరిశీలించారు.

వ్యాస రచనలో ప్రజ్ఞశ్రీ విద్యార్థి ప్రతిభ

నవతెలంగాణ-బోధన్

రోడ్డు భద్రత వారో త్సవాలలో భాగంగా బుధవారం జిల్లా కేంద్రంలో నిర్వహి ంచిన వ్యాసరచన పోటీలలో సాలూర ప్రజ్ఞశ్రీ హైస్కూల్ 9వ తరగతి విద్యార్థిని జంగం గాయత్రి జిల్లా స్థాయిలో రెండవ బహుమతి సాధించారు, విద్యార్థినికి డీటీఓ. దుర్గా ప్రమీల జ్ఞాపిక పురస్కారం గురువారం అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, కరస్పాండెంట్ రాజు ఆమెను అభినందించారు.



విద్యార్థినినికి జ్ఞాపిక అందిస్తున్న డీటీవో

మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికుల ధర్నా

నవతెలంగాణ-బోధన్

సమాన పనికి సమాన వేతనం అనే సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని కోరుతూ గురువారం బోధన్ మున్సిపల్ కార్యాలయం ఎదుట టీయూసీఐ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా చేపట్టారు. కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు నెలకు 26 వేల రూపాయల వేతనం చెల్లించాలని నాయకులు మల్లేష్ డిమాండ్ చేశారు. ప్రతి నెల మొదటి వారంలో వేతనాలను చెల్లించాలని, పిఆర్‌సి వేతన బకాయిలను వెంటనే చెల్లించాలని, కార్మికులకు పనిముట్లను రక్షణ కవచాలను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్నె మున్సిపల్ కమీషనర్ వెంకటనారాయణకు అందించారు. కార్యక్రమంలో మహేష్, పెద్ద గంగామణి, పీ. భూమయ్య, యు. శివకుమార్, గాబ్రియేల్, గోపి, జి. రాజు, మరియమ్మ, జి. గంగాధర్, బి. రాజు, టీ. పోశెట్టి,ఎం. అబ్బయ్య వి అశోక్, నవాబ్, సత్యనారాయణ, పవన్, కార్మికులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థిగా గోపాలం విద్యాసాగర్‌కు టికెట్ ఇవ్వాలి

- తెలంగాణ నిరుద్యోగులు యాక్షన్ కమిటీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్, మెదక్, కరీంనగర్, ఆదిలాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గోపాలం విద్యాసాగర్‌కు కాంగ్రెస్ తరపున టికెట్టు ఇవ్వాలని తెలంగాణ నిరుద్యోగులు యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు బొంపల్లి విజయ్ కుమార్ అన్నారు. తెలంగాణలో ఎమ్మెల్సీ నగార మోగడంతో గురువారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బొంపల్లి విజయ్‌కుమార్, నిజామాబాద్ జిల్లా విద్యావేత్త బండారి అశోక్, కరీంనగర్ జిల్లా నిరుద్యోగ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు వంశీ, నిజామాబాద్ జిల్లా నిరుద్యోగ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు పవన్, అదిలాబాద్ జిల్లా నిరుద్యోగ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు నరేందర్, మెదక్ జిల్లా నిరుద్యోగ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు వీరేశం మాట్లాడారు. 33 సంవత్సరాలు ఉపాధ్యాయునిగా, ప్రొఫెసర్గా, కళాశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించి నిరుద్యోగులు, ఉద్యోగులు పెన్షన్ దారుల సమస్యలు తెలిసిన వ్యక్తి అని అన్నారు. ----టిపిసిసి మాజీ అధికారిగా ప్రతినిధిగా పనిచేశారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి ఈసారి నిస్వార్థపరుడు అయిన గోపాలం విద్యాసాగర్‌కు ఎమ్మెల్సీ టికెట్ కేటాయించాలని కోరారు.

వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి

- సమీక్ష సమావేశంలో డిఎల్‌పిఓ

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలోని గ్రామ పంచాయతీల్లో వంద శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని డిఎల్‌పిఓ శివ కృష్ణ సూచించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఇంటి పన్నుల వసూళ్ల కార్యక్రమంపై సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో గ్రామపంచాయతీల్లో తడి చెత్త పొడి చెత్త వేరు చేయుట, డంపింగ్ యార్డ్ వినియోగం, గ్రామాలలో పరిశుభ్రత, తాగునీరు సమస్యలు, ఇంటి పన్నుల వసూళ్లపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం ఉత్తమ ఉద్యోగులుగా గణతంత్ర దినోత్సవం నాడు అవార్డులు పొందిన డిఎల్పిఓ శివకృష్ణ, మండల పర్యవేక్షకులు రమణ, టైపిస్ట్ శ్రావణ్ లను సిబ్బంది శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఎంపీ ఓ గంగా మోహన్, కార్యదర్శులు, జూనియర్ అసిస్టెంట్లు, కారోబార్లు పాల్గొన్నారు.

కిరణ్ కుమార్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

నవతెలంగాణ-ఆర్మూర్

కామ్రేడ్ వేములపల్లి కిరణ్ కుమార్‌ను ఆదర్శంగా తీసుకోవాలని ప్రగతిశీల యువజన సంఘం నాయకులు అన్నారు. వేములపల్లి కిరణ్‌కుమార్ 34 వ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య వ్యక్తగా హాజరైన సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా సబ్ డివిజన్ కార్యదర్శి బి, కిషన్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండే సమాజంపై జరుగుతున్న అసమానతలను ప్రశ్నించి, ప్రజల కోసం ప్రజా హక్కుల కోసం పోరాటంచేశారన్నారు. మత్తులో మునిగిన యువతరాన్ని మేల్కొల్పాడని తెలిపారు. వారి ఆశ సాధనలు మనమందరం కలిసి పని చేయాలని విప్లవోద్యమం వైపు ప్రజా పంథా వైపు అడుగులు వేయాలని వారు పిలుపునిచ్చారు. మత్తు మాదక ద్రవ్యాలనుండి యువత బయటపడి ప్రభుత్వాలు చేస్తున్న మత వ్యతిరేక విధానాలను ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టి ప్రశ్నించాలని అన్నారు. కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా కార్యదర్శి బట్టు రవి, జిల్లా నాయకులు తూర్పటి శ్రీనివాస్, ఎం ప్రసాద్, మండల నాయకులు విజయ్, నిఖిల్, నజీర్ , జి రవి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల ప్రహరీ కూల్చివేసిన దుండగులు



నవతెలంగాణ-దోమకొండ

మండలంలోని ముత్యంపేట గ్రామంలోని ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల ప్రహరీని గుర్తుతెలియని దుండగులు బుధవారం అర్ధరాత్రి సమయంలో కూల్చివేశారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాయిలు పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. ఘటన స్థలానికి ఎస్ఐ సుబ్రహ్మణ్య చారి, తహసీల్దార్ సంజయ్ రావు, ఆధ్వర్యంలో పరిశీలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

కురుమ యువ చైతన్య సమితి క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని ఎర్రపాడు కురుమ యువ చైతన్య క్యాలెండర్ గురువారం ఆవిష్కరించినట్లు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు బద్దం మల్లేష్ రెడ్డి తెలిపారు. యువత చైతన్యంతో ఉండి అన్ని రంగాల్లో ముందుకు రావాలని సూచించారు సంఘం ఆధ్వర్యంలో గ్రామంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి జలంధర్ రెడ్డి, కాంగ్రెస్ సమన్వయ కమిటీ సభ్యులు టీ మోహన్ రెడ్డి, సంఘ అధ్యక్షులు సొంటికీ బీరే, యువ చైతన్య అధ్యక్షులు సొంటికీ మోహన్, రణదీప్ బుయ్య సాయిలు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌వి 420 హామీలు

- అధికారంలోకి వచ్చి 420 రోజులవుతున్నా హామీల అమలు లేదు
- బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసనలు
- గాంధీ విగ్రహాలకు వినతులు

నవతెలంగాణ-విలేకరులబృందం

అధికారులు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రాకముందు ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 420 రోజులు గడుస్తున్న ఒక్క హామీని అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తుందని బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు గాంధీ విగ్రహాల ఎదుట గురువారం నిరసన చేపట్టి విగ్రహానికి వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారంలోకి రాకముందు కామారెడ్డి జిల్లా కేంద్రంలో బీసి డిక్లరేషన్, వరంగల్లో రైతు డిక్లరేషన్, హైదరాబాద్లో విద్యార్థి యువజన డిక్లరేషన్, ఆదిలాబాద్‌లో గిరిజన ఆదివాసుల డిక్లరేషన్ లు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు న్యాయం చేస్తామని ప్రగలబాలు పలికి నేడు అధికారంలోకి వచ్చిన తర్వాత వాటన్నింటికీ రామ్ రామ్ చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేయడం సిగ్గుచేటని అన్నారు.

కామారెడ్డి : బీఆర్ఎస్ పార్టీ కామారెడ్డి పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎన్నికల్లో ఇచ్చిన 420 హామీలను అమలు చేయాలని కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జుక్కంటి ప్రభాకర్ రెడ్డి, బిఆర్ఎస్ యువజన విభాగం పట్టణ అధ్యక్షులు చెలిమెల భానుప్రసాద్ మాట్లాడుతూ మహిళలకు 4000 పింఛను ఎటు పోయిందని, 18 సంవత్సరాలు నిండిన మహిళలకు 2500 రూపాయలు ఇస్తా మన్నా హామీ ఎటు పోయిందని కళ్యాణ్‌లక్ష్మితో పాటు తులం బంగారం అందిస్తామన్న హామీ ఎటు పోయిందని రైతు భరోసా 15000 ఎటు పోయిందని ప్రశ్నించారు. ఈ 420 హామీలను అమలు చేయకపోతే ప్రజలతో కలిసి పెద్దఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కుంభాల రవి యాదవ్ కృష్ణాజీ రావు, పిట్ల వేణు, మల్లేష్ యాదవ్, వజపల్లి ఆంజనేయులు, గరిగంటి లక్ష్మీనారాయణ, చౌకలింగారావు, నరేష్ రెడ్డి, జగదీష్ యాదవ్, నరసింహులు, గిర్ని వెంకటి, సుదర్శన్, ప్రభాకర్, రాజు, కృష్ణ యాదవ్, సాయి సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం తిమ్మాజివాడి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి 420 హామీలను 420 రోజులు అయినా నెరవేర్చకపోవడంతో ఇప్పటికైనా నెరవేర్చాలని గాంధీ విగ్రహంకు గురువారం వినతి పత్రం ఇచ్చారు.

420 హామీలు 420 రోజులు..

లింగంపేట్ : మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వం హామీల పేరుతో గ్యారెంటీల పేరుతో 420 హామీలు పూటకు హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దివిటీ రమేష్, మాజీ ఎంపీపీ ముదాం సాయిలు, మాజీ సర్పంచ్‌లు నర్సింలు, లక్ష్మణ్, పీర్‌సింగ్, నర్సింలు శ్రీకాంత్, పరువయ్య, పరంధాములు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి : మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. మండల మాజీ ఉపాధ్యక్షులు ముదాం నరసింహులు, గ్రామ అధ్యక్షులు సాయిరెడ్డి, రాము, రాజయ్య పాల్గొన్నారు.



కామారెడ్డి: గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసిన నాయకులు



సదాశివనగర్‌లో...



లింగంపేట్‌లో...

గుర్తుతెలియని మహిళ మృతి



మృతి చెందిన గుర్తుతెలియని మహిళ

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి పట్టణంలో రైల్వే స్టేషన్ ఎదురుగా గల ఇందిరా చౌక్ వద్ద, ఒక గుర్తుతెలియని ఆడ మనిషి మృతి చెందింది. వయసు సుమారు 50-55 మధ్యగల ఆమె, గత కొన్ని రోజుల నుండి ఇక్కడే ఉంటూ, భిక్షాటన చేస్తూ నివసిస్తూ గురువారం సాయంత్రం 4 గంటల సమయంలో ఇంద్ర చౌక్ గద్దె పైన పడుకొని, పడుకున్న ప్రదేశంలోనే చనిపోయినట్లుగా తమకు సమాచారం వచ్చిందని పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఆమె మృతదేహాన్ని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌కు తరలించినట్టు తెలిపారు. ఈమె పింకు రంగు గల జాకెట్‌ను, ఆకుపచ్చ రంగు గల చీరను ధరించి ఉంది. చుట్టుపక్కల విచారణ చేయగా గత కొన్ని సంవత్సరాల నుండి ఇక్కడే రైల్వే స్టేషన్, పరిసర ప్రాంతాలలో తిరుగుతూ, భిక్షాటన చేస్తూ ఉండేదని తెలిసింది. ఈమె ఆచూకీ తెలిసిన ఎవరైనా కూడా కామారెడ్డి పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కామారెడ్డి టౌన్ 8712686145, 8712666242 నెంబర్లకు సమాచారం అందించాలన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి



రజిత (ఫైల్)

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని సజ్జనపల్లి గ్రామానికి చెందిన మహిళ గురువారం చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఏఎస్ఐ ప్రకాష్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సజ్జన పల్లి గ్రామానికి చెందిన రజిత (39) తన భర్త కుమారుడితో కలిసి 26న రాత్రి లింగంపేట్ నుండి సజ్జనపల్లి బైక్ పై వెళుతుండగా కరీంనగర్ డైరీ సమీపంలోని రహదారి పై ఎదురుగా వస్తున్న బైక్ ఢీ కొట్టింది. తీవ్ర గాయాల చికిత్స నిమిత్తం హైదరాబాద్ అక్కడే చికిత్స పొందు గురువారం మృతి చెందారన్నారు. భర్త శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు శశి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తే ఉద్యోగ జీవితం సార్థకత



మాట్లాడుతున్న పలువురు

నవతెలంగాణ-పిట్లం

ప్రభుత్వ ఉద్యోగం జీవితానికి భరోసా నిస్తుందని, ఉద్యోగ బాధ్యతలో ఎన్నో ఒడిదుడుకులు ఉంటాయని వాటన్నింటినీ అధిగమించి బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తే ఉద్యోగ జీవితానికి సార్థకత అని ఉద్యోగ విరమణ పొందిన ఎంపీవో యాదగిరి అన్నారు. మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్ లో ఎంపీఓ ఉద్యోగ విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పలు శాఖల అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ విరమణ సహజమేనని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వామన్ రావు , ఎంపీడీవో కమలాకర్ , డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ , మండల విద్యాధికారి దేవి సింగ్ , మండల నోడల్ అధికారి రమణారావు , ఉపాధి హామీ ఏపీవో మహేష్ మండల పరిషత్ , ఉపాధి హామీ సిబ్బంది , మండల తాసిల్ కార్యాలయ సిబ్బంది , ఉపాధ్యాయులు , పంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

ఖబర్దార్ బండి సంజయ్ నీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం

- దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కార్యకర్తలు

నవతెలంగాణ-జుక్కల్

ఖబర్దార్ బండి సంజయ్.. రాష్ట్ర బిజెపి కార్యాలయాన్ని ముట్టడిస్తామని జుక్కల్ మండల యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేసి తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా పద్మశ్రీ పురస్కారాలకు గద్దర్, చుక్కారా మయ్యా వంటి పలువురిని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లిస్టు పంపిస్తే, కేంద్రంలో పరిపాలిస్తున్న బిజెపి ప్రభుత్వం దళితుడైన గద్దర్ నక్సలైట్ అని పద్మశ్రీ పురస్కారం రాకుండా అడ్డుకొని ఇతరులకు ఇచ్చినట్టు తెలిపారు. బండి సంజయ్ నోటికొచ్చినట్టు మాట్లాడుతూ ఇలా దళితులను అవమానించడం తగదన్నారు. రాబోయే రోజులలో బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని లేకుంటే తెలంగాణలో పుట్టగతులు ఉండవని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ యూత్ నాయకులు, పాల్గొన్నారు.

ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-తాడ్వాయి

సదాశివ నగర్ సిడిసి చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవానికి తాడ్వాయి మండలం కాంగ్రెస్ నాయకులు గురువారం తరలి వెళ్లారు. మర్కల్ స్టేజ్ వద్ద ఓ ఫంక్షన్ హాల్‌లో సీడీ చైర్మన్‌గా మహమ్మద్ ఇర్షాద్ ఉద్దీన్ ప్రమాణ స్వీకారోత్సవం నిర్వహించినట్టు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి తెలిపారు. ఈ కార్య క్రమానికి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జక్కుల రాజిరెడ్డి సమన్వయ కమిటీ సభ్యులు, షౌకత్, మేకల రాజు, సంతాజి గారి సుధాకర్ రావు, రాజీవ్, శ్రీకాంత్, తదితరులున్నారు.

సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలం లింగంపల్లి(ఖుర్దు) గ్రామంలో గురువారం ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును బాధితునికి అందజేసినట్టు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శేఖర్ తెలిపారు. ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్ మోహన్ రావు ఆదేశాల మేరకే బాధితుల ఇంటి వద్దనే లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసినట్టు తెలిపారు. గ్రామానికి చెందిన కొత్త సావిత్రి రూ.60 వేలు, కుమ్మరి సృజన 15, వేల500 రూ"లు చెక్కులను అందించామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు శేఖర్, యూత్ అధ్యక్షులు సంతోష్, భాను, నారాయణ, దుర్గయ్య సతీష్, రాజు, హరీష్, శ్రవణ్, బాలయ్య పాల్గొన్నారు.

బడి బయట పిల్లల సర్వే

నవతెలంగాణ-లింగంపేట్

మండలంలోని పర్మళ్ల గ్రామంలో బడిబాట సర్వే చివరి రోజు గురువారం నిర్వహించినట్టు సిఆర్పి రాజు తెలిపారు. బడి బయట పిల్లల సర్వేలో భాగంగా పర్మల్ల గ్రామం నుంచి చాకలి ధనుష్ 10వ తరగతి అనే విద్యార్థి పాఠశాలకు గైర్హాజరు అవుతున్నాడని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సందీప్ తెలపడంతో వారి తల్లి తండ్రులకు సిఆర్పి రాజు కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం పాఠశాలలో చేర్పించారు.

గాంధీ అడుగుజాడల్లో నడవాలి

- వర్ధంతి నివాళి అర్పించిన పలువురు

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని రామేశ్వర్ పల్లి, భిక్కనూరు, పోలీస్ స్టేషన్ కార్యాలయ ఆవరణలో గురువారం మహాత్మా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి, గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహాత్మా గాంధీ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ నరసింహారెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ రాజిరెడ్డి, భిక్కనూర్, రామేశ్వర్ పల్లి గ్రామస్తులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : మహాత్మ గాంధీ వర్ధంతి సందర్భంగా మద్నూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ అహింసావాదంతో ఎంతటి కటిన లక్ష్యాన్నైనా సాదించవచ్చని నిరూపించి వలసావాదుల చెరనుండి ఆఖండ భారతవానికి విముక్తి కలిగించి ప్రపంచ నూతన పోరాట ఒరవడి నేర్పిన మహానియలు గాంధీ అని అన్నారు. కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌలవార్ హనమండ్లు స్వామి, రామ్ పాటేల్, మాజి ఎం పి టి సీ రచ్చ కుశల్ కుమార్, మార్కెట్ కమిటి డైరెక్టర్ కళ్లుర్ అశోక్, సంతోష్ మేస్త్రి, తైదల్ రాజు, అంతపూర్ ఆకీల్, బండి దత్తు, బండి హనుమాన్లు తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ : మండల కేంద్రంలో గాంధీ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అనంత రెడ్డి, కి మాజీ జడ్పీటీసీ తీగల తిరుమల్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మహాత్మగాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు అబ్రబోయిన స్వామి, నల్లపు శ్రీనివాస్ , శ్రీకాంత్ ,గోపాల్ రెడ్డి, షమ్మీ నాగారపు రాములు, అబ్రబోయిన రాజేందర్ , పులబోయిన రమేష్, తదితరులు పాల్గొన్నారు.

జుక్కల్ : మండలంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కాంగ్రెస్ నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమంలో సీనియర్ నాయకులు, యువకులు పాల్గొన్నారు.



మద్నూర్: గాంధి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పలువురు



దోమకొండలో...



జుక్కల్‌లో...

బాలిక చదువు.. భవితకు వెలుగు

- మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

నవతెలంగాణ-భిక్కనూర్

బాలికలకు చదివిపిస్తే వారి భవితలో వెలుగులు నింపొచ్చని జిల్లా మిషన్ కోఆర్డినేటర్ శిరీష సతీష్ రెడ్డి అన్నారు. మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జిల్లా మహిళా సాధికారక కేంద్రం బేటి బచావో బేటి పడావో పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మిషన్ కోఆర్డినేటర్ శిరీష సతీష్ రెడ్డి మాట్లాడుతూ లింగ సమానత్వం, బాల్యవివాహాలు, ఫోక్సో చట్టం, మహిళల చట్టాలపై విద్యార్థులకు వివరించారు. మిషన్ శక్తి, బి బి పి స్కీమ్స్, సుకన్య సమృద్ధి యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, హెల్ప్ లైన్ నెంబర్లు 100, 1930, 1098, 14567 గురించి అవగాహన కల్పించారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న జిల్లా మిషన్ కోఆర్డినేటర్ శిరీష

డ్రగ్స్ కమ్యూనిటీ ఎడ్యుకేటర్ సుమన్ మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం వల్ల జరిగే అనర్థాలు, ప్రమాదాలను వివరించారు. అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ శారద, ఫైనాన్షియల్ లిట్రసి సౌందర్య, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

మంజీర పరివాహక ఒడ్డు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలి



ఆక్రమణకు గురవుతున్న మంజీర ఒడ్డు

నవతెలంగాణ-పిట్లం

మండలంలోని బోల్లక్ పల్లి మంజీరా పరివహక ప్రాంతమైన ఒడ్డును ఆక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు గురువారం స్థానిక తహసిల్దార్ వేణుగోపాల్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బోల్లక్ పల్లి గ్రామస్థులు మాట్లాడుతూ గ్రామ సమీపాన గల మంజీరా పరివహక ప్రాంతమైన ఒడ్డును గ్రామానికి చెందిన రాజారాం , బంజ గంగప్ప ఇరువురు జెసిబి సహాయముతో చెట్లు , పొదలు తీసివేసి అట్టి భూమిని చదును చేసి ఆక్రమించుకోవాలని తపనతో భూమి లెవలకు పాల్పడుతున్నారని గ్రామస్తులు ఆరోపించారు. మంజీరా ఒడ్డు కు గల భూమి ఆక్రమణకు గురవుతే తమ తమ గ్రామంలోని పశువులు నీరు త్రాగటానికి వీల్లేకుండా మారుతుందని , గ్రామ ప్రజలకు ఇతరాత్ర అవసరాలకు వెళ్లకుండా ఇబ్బందులు కలుగుతాయని ఇట్టి ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికాకుండా చదును చేస్తున్న వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోచయ్య , గంగారాం , విట్టల్ , సాయిలు , బాలయ్య , పండరి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు వైద్యుల సూచనలు పాటించాలి

నవతెలంగాణ-రాజంపేట్ (భిక్కనూర్)

గర్భిణులు వైద్యుల సూచనలు సలహాలు పాటించి మందులు వాడాలని మెడికల్ అధికారి విజయ మహాలక్ష్మి తెలిపారు. రాజంపేట్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం అమ్మ ఒడి కార్యక్రమంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రతినెలా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలని, వైద్యులు సూచనలు సలహాలు పాటించి మందులు వాడాలని, సరైన సమయంలో పౌష్టిక ఆహారాన్ని తీసుకోవాలని తెలిపారు. అలాగే కుష్టు వ్యాధి అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య కేంద్రంలో కుష్టు వ్యాధి అవగాహన ప్రచారంలో చేయవలసిన వాగ్దానం ప్రతిజ్ఞ నిర్వహించారు. మహాత్మా గాంధీ కలలు కన్న విధంగా భవిష్యత్తులో కుష్టు వ్యాధి రహిత భారతదేశం నిర్మాణంలో అందరితో కలిసి కృషి చేయాలని మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు సంగీత, హెల్త్ సూపర్వైజర్ మంజూరు, గంగమణి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, తదితరులు పాల్గొన్నారు.



ప్రతిజ్ఞ చేస్తున్న పలువురు

బడికి రాని విద్యార్థులను బడికి తీసుకెళ్లిన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని పద్మాజి వాడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు పాఠశాలకు సరిగా రాకపోవడంతో ఉపాధ్యాయులు రాజేశ్వర్ గురువారం విద్యార్థుల ఇంటికి వెళ్లి విద్యార్థులను పాఠశాలకు తీసుకొచ్చారు. ఆ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులు పాఠశాలకు రాకుంటే ఉపాధ్యాయులే ఇంటికి వెళ్లి తేవాలని సూచనలు ఇచ్చినట్లు వారు తెలిపారు. పాఠశాలలో మంచి విద్యాబోధన ఉంటుందని, మధ్యాహ్న భోజనం సైతం అంజదేస్తున్నట్లు తెలిపారు. బడికి సరిగా రాకుంటే వారి కుటుంబీకులకు అవగాహన కల్పించి విద్యార్థులు రోజువారీగా స్కూల్‌కు వచ్చేట్లు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

హామీలు అమలు చేయలే

నవతెలంగాణ-భీంగల్ రూరల్



ప్రజలను మోసం చేసి గద్దె నెక్కిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని అమలు చేయలేదని జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం జగిర్యాల గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మాట్లాడుతూ.. అసమర్ధ ప్రభుత్వం కండ్లు తెరిపించి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా బుద్ధి ప్రసాదించమని కోరారు.కార్యక్రమంలో గ్రామ శాఖ టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వేములపల్లి కిరణ్ కుమార్ వర్ధంతి సభను విజయవంతం చేయండి : పీవైఎల్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామామాబాద్ నగరంలో కోటగల్లి ఎన్ఆర్ భవన్‌లో నిర్వహించే వేములపల్లి కిరణ్ కుమార్ 34వ వర్ధంతి సభను విజయవంతం చేయాలని పివైఎల్ జిల్లా అధ్యక్షుడు వనమాల సత్యం కోరారు. గురువారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నగరంలోని కోటగల్లి నీలం రామచంద్రయ్య భవన్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా పి.వై.ఎల్ జిల్లా తొలి కన్వీనర్ కామ్రేడ్ కిరణ్ కుమార్ జిల్లాలో మట్కా, గుట్కాలకు వ్యతిరేకంగా పోరాటాన్ని మొదలుపెట్టి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం గుట్కాని నిషేధించే నిర్ణయాన్ని తీసుకునేలా చేశారని అన్నారు. యువత చెడు మార్గంలో ప్రయాణించకుండా గ్రామాలలో క్రీడా పోటీలు నిర్వహించారని, ఆయన పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శం కావాలని అన్నారు. కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు గొంట్యాల రమేష్,శివకుమార్, జన్నారపు రాజేశ్వర్,దేవిక, భాస్కర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

బాపూజీ వచనాలయ అధ్యక్షులు మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డం భక్తవత్సలం జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం దుబ్బ ప్రభుత్వ పాఠశాలలో నోటు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా భక్తవత్సలం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా మిత్రులు, శ్రేయభిలాషుల తో కలసి ,పేద పిల్లల కు నోటు బుక్స్ పంపిణి చేశాము అన్నారు హంగు అర్భటాలు కాకుండ పేద విద్యార్థుల కోసం సేవ కార్యక్రమలు చేయడం ఆత్మ సంతృప్తి ఇస్తుందని అన్నారు. పేదలకు సేవ చేయాలనేదే మొదటి ప్రాధాన్యత అన్నారు. ఎటువంటి సహకారం అవసరం ఉన్న చేయడానికి సిదంగా ఉన్నానని పిల్లలకు హామీ ఇచ్చారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థుల తో కలసి శుభాకాంక్షలు తెలియచేశారు. కార్యక్రమం లో బాపూజీ వచనాలయ సభ్యులు శంకర్ అప్ప, కోపూరి జగన్, దిలీప్ పవర్, తదితరులు పాల్గొన్నారు.

మొరం తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత

నవతెలంగాణ-కమ్మర్ పల్లి

మండల కేంద్రం నుండి మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ వెళ్లే దారిలో ఉన్న వరద కాలువ కట్ట నుండి అక్రమంగా మొరం తరలించేందుకు వెళ్తున్న రెండు టిప్పర్లను, ఒక ట్రాక్టర్ బ్లేడును పట్టుకున్నట్లు ఎస్ఐ అనిల్ రెడ్డి గురువారం తెలిపారు. పట్టుకున్న రెండు టిప్పర్లను, బ్లేడ్ ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించామని చెప్పారు. చర్యల కోసం సంబంధిత అధికారులకు నివేదించినట్లు ఎస్ఐ తెలిపారు.

ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలి

- డిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కనకం వంశీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వి. నరేందర్ రెడ్డిని రెండు లక్షల మెజారిటీతో గెలిపించాలని దళిత సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకం వంశీ దళిత విద్యార్థి సంఘం నాయకులు పోస్టర్స్ ఆవిష్కరించారు. నిజామాబాదు పట్టణంలోని గెస్ట్ హౌస్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కనకం వంశీ మాట్లాడుతూ తెలంగాణలో విద్యా వ్యవస్థనే మెరుగుపరిచి ఆంధ్ర కార్పొరేట్ విద్యాసంస్థలను తలదన్నే విధంగా తెలంగాణ విద్యార్థులను తీర్చిదిద్దిన ఘనత నరేందర్ రెడ్డి దని అన్నారు. నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపిస్తే ప్రభుత్వ విద్యావ్యవస్థను మెరుగుపరచడానికి కృషి చేస్తాడని తెలిపారు. విద్యను అందించడమే తన మొదటి ప్రాధాన్యమని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే తన లక్ష్యం అని అన్నారు. సమావేశంలో డిఎస్ఎస్ జిల్లా అధ్యక్షులు జేరిపోతుల నర్సింలు, దళిత విద్యార్థి సంఘము రాష్ట్ర నాయకులు, శనిగరపు సంతోష్, డి ఎస్ ఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు కవ్వంపల్లి శ్రావణ్, ఎస్. కిరణ్ తేజ నిజామాబాదు జిల్లా ఇంచార్జి,గాగుర్ల సత్యనారాయణ డి ఎస్ ఎస్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మహిళ అనుమానాస్పద మృతి

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని గోవింద్‌పేట్ గ్రామంలో గురువారం విషాదం చోటుచేసుకుంది. మహిళ అనుమానాస్పద మృతి తీవ్ర విషాదాన్ని నింపింది. మృతురాలు బాన్సువాడ మండలం మిర్జాపూర్ గ్రామ వాసిగా గుర్తించారు. కొన్ని సంవత్సరాల క్రితం బతుకుతెరువు కోసం గోవింద్ పెట్ గ్రామానికి వచ్చి కూలి పని చేస్తూ జీవనం సాగిస్తోందని గ్రామ ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ గత ఆరు నెలల క్రితం మహిళ గ్రామానికి వచ్చి ఓ ఇంట్లో అద్దెకు ఉంటుందన్నారు. దర్యాప్తు చేపట్టిన తర్వాత పూర్తి వివరాలను వెల్లడిస్తామన్నారు.

వారసత్వ భూమి కబ్జాకు యత్నిస్తున్న రైస్ మిల్లర్స్ నేత

- ప్రశ్నించినందుకు దాడికి పాల్పడిన దయానంద్ గుప్తాపై చర్యలు తీసుకోవాలి
- బాధితురాలు తులసి ఆరోపణ

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

వారసత్వంగా వస్తున్న తమ భూమిని అక్రమంగా కబ్జా చేయడమే కాకుండా ప్రశ్నించిన తమపై దౌర్జన్యంగా దాడి చేసి గాయపరిచిన రైస్ మిల్లర్స్ నేత దయానంద్ గుప్తాపై చర్యలు తీసుకోవాలని బాధితురాలు గోపు తులసి ఆరోపించారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. తమకు వంశపారంపర్యమైన భూమి 32 గుంటలు ఉందని అన్నారు. ఎంతో కాలంనుండి తమ భూమిని తామే సాగు చేసుకుంటూ జీవిస్తున్నామని కానీ న్యూ హౌసింగ్ బోర్డ్ గౌతమ్ నగర్‌కు చెందిన ఎం.దయానంద్ గుప్తా వ్యవసాయ భూమిని ఆక్రమించుకొనుటకు ప్రయత్నం చేస్తున్నారని ఆమె ఆరోపించారు. అక్కడికి వెళ్లి ఆయన్ను ప్రశ్నించగా అనుచరులతో తమ పైన దాడి చేసి గాయపరిచారని అన్నారు. దీనిపై ఫిర్యాదు చేసేందుకు మూడవటౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళితే స్వీకరించకుండా దయానంద్ గుప్తా తన అధికారాన్ని ఉపయోగించారని ఆమె విమర్శించారు. దీంతో త్రీ టౌన్ పోలీసులు తమ ఫిర్యాదును స్వీకరించలేదన్నారు. ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తాం అనడంతో చివరకు ఎస్సై స్పందించి గురువారం తమ ఫిర్యాదును స్వీకరించారన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్పందించి తమపై దౌర్జన్యంగా దాడి చేసిన దయానంద్ గుప్తా, ఆయన అనుచరులపై చర్య తీసుకోనీ తమకు న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో విజేత మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు విజయలక్ష్మి, అనిత సుజాత పూజ తదితరులు పాల్గొన్నారు.

విద్యావేత్త ఏనుగు దయానంద్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



కేక్‌కట్‌చేసి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్న పలువురు

నవతెలంగాణ-ఏర్గట్ల

ప్రముఖ పారిశ్రామిక వేత్త,విద్యావేత్త ఏనుగు దయానంద్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను తొర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ... ఏనుగు దయానంద్ రెడ్డి నియోజకవర్గంలో ఎన్నో పాఠశాలలకు తన వంతుగా సహాయాన్ని అందించారని తెలిపారు. అందులో భాగంగా తొర్తి పాఠశాలకు కూడా 80 వేల రూపాయలు విలువ గల డెస్కులు, బెంచీలు వితరణ చేశారని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



రెంజల్ : ప్రతిజ్ఞ చేస్తున్న పలువురు



బాల్కొండ మండలంలో..

కుష్టు వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

- కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు
- ప్రతిజ్ఞ

నవతెలంగాణ-బాల్కొండ/రెంజల్/బోధన్

కిసాన్ నగర్, బాల్కొండ గ్రామాలలో గురువారం ఆరోగ్య సిబ్బంది కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయాలలో సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ వర్ధంతి రోజు గాంధీజీ కలలు కన్న విధంగా కుష్టు వ్యాధి రహిత భారతదేశం నిర్మూలలలో అందరూ కలిసి కృషి చేయాలని కోరారు. కుష్టు వ్యాధి సోకిన వ్యక్తులపై వివక్ష చూపవద్దని వారు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు, సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

రెంజల్ :మహాత్మా గాంధీ కలలుగన్న భారతదేశంలో కుష్టి వ్యాధి రహిత భారతదేశ నిర్మాణంలో అందరితో కలిసి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని అధికారులు, వైద్య అధికారులు, వైద్య సిబ్బంది గురువారం కూనేపల్లి గ్రామంలో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా సొంత కుటుంబంగా భావించి వారికి నేను ప్రేమతో చికిత్స చేయిస్తానని, ఏ విధమైన వివక్ష చూపకుండా ప్రేమ భావంతో వారి ఆత్మ గౌరవాన్ని కాపాడుతామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ వినయ్ కుమార్, ఎంఆర్ఐ రవికుమార్, హెచ్ ఈ వోలు కరిపే రవీందర్, శ్రావణ్ కుమార్, గ్రామ పెద్దలు, ఆశ వర్కర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

బోధన్: సాలూర మండలంలోని మందర్న గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం సాలూర పీహెచ్‌సీ వైద్యాధికారి డా.రాజ్ కుమార్ విద్యార్థులకు కుష్టురోగ నివారణ, మలేరియా వ్యాధిపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. కుష్టురోగం ప్రబలే విధానం, వాటి లక్షణాలు ఎలా ఉంటాయో విద్యార్థులకు వివరించారు. అలాగే దోమల వల్ల వ్యాపించే మలేరయా నిర్మూలన కోసం చేయవలసిన జాగ్రత్తలు, చికిత్స విధానంపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శరీరంపై తెల్లని మచ్చలు ఉంటే అది కుష్టురోగి లక్షణాలుగా భావించి వైద్యులను సంప్రదించాలని సూచించారు. వైద్యంతో కుష్టురోగాన్ని నివారించవచ్చన్నారు. పరిసరాల పరిశుభ్రతతో దోమలు వృద్ధి చెందకుండా చేయాలని, దోమకాటు వలన వ్యాపించే మలేరియా, టైఫాయిడ్ లాంటి జ్వరాలు రాకుండా చూసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం రవిరాజ్, ల్యాబ్ టెక్నిషియన్ శ్రీనివాస్, ఉపాధ్యాయుల జగన్,ప్రసన్న, అనురాధ, శివశంకర్, ఆశ వర్కర్ లక్ష్మి పాల్గొన్నారు.

నూతన హంగులతో 'డెస్టినీ' విడుదల

నవతెలంగాణ-డిచ్‌పల్లి



డెస్టినీ 125 సీసీ స్కూటర్‌ను విడుదల చేస్తున్న పలువురు

ఇందల్‌వాయి మండల కేంద్రంలోని శ్రీ వెంకటసాయి మోటార్స్ ద్విచక్ర వాహనాల షోరూంలో గురువారం తిర్మన్‌పల్లి మాజీ ఎంపిటిసి చింతల దాస్, ఎస్.అనిల్ రెడ్డి, ఎస్ రవిందర్ రెడ్డి తదితరులతో కలిసి నూతనంగా వచ్చిన డెస్టినీ 125 సిసిని మార్కెట్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్రీవెంకటసాయి షోరూం యజమాని ఎస్.అనిల్ రెడ్డి, ఎస్.రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. హీరో కంపెనీ ఆధ్వర్యంలో నూతనంగా మార్కెట్లో స్కూటర్ డెస్టినీ 125 సిసిని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని షోరూంలలో విడుదల చేశారన్నారు. ఈసారి వచ్చిన డెస్టిన్ 125 నూతన హంగులతో సుందరంగా తయారు చేసినట్లు వారు వివరించారు. కార్యక్రమంలో షోరూం మెకానిక్ షేక్ ఫిర్దోస్, రెహమాన్, శుభం, మనోజ్, శ్రీను, గంగాధర్, సాయిబాబా, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

కుస్తీలో విజేత పల్లవి

- రూ.2వేల నగదు గెలుచుకున్న మహారాష్ట్ర అమ్మాయి

నవ తెలంగాణ-వర్ని(చందూర్)

మండల కేంద్రంలో అల్లం ప్రభు జాతరలో గురువారం కుస్తీ పోటీలను ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో మహారాష్ట్ర, ప్రక్క ప్రాంతాల నుంచి మల్లయోధులు పాల్గొన్నారు. చివరి కుస్తీలో మహారాష్ట్ర ప్రాంతానికి చెందిన 14ఏండ్ల పల్లవి యువ మల్లయోధులతో పోటీ పడి గెలుపొందింది. అమ్మాయి పోటీ పడటంతో కుస్తీని ప్రజలు ఆసక్తిగా తిలకించారు. శబాష్ పల్లవి అంటూ కమిటీ సభ్యులు, ప్రజలు పలువురు వారికి తోచిన సహాయంను అందించారు.



నగదు బహుమతి అందుకుంటున్న పల్లవి

ఏర్గట్ల ఏపీఎంపై చర్యలు తీసుకోవాలి

- ఏర్గట్ల క్లస్టర్ విఓఏలు పీడీకి ఫిర్యాదు

నవతెలంగాణ-ఏర్గట్ల

మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా ఏపీఎంగా పనిచేస్తున్న శ్యామ్‌పై ఏర్గట్ల క్లస్టర్‌కు చెందిన విఓఏలు పలు ఆరోపణలు చేస్తూ మంగళవారం జిల్లా అధికారి పీడీ సాయగౌడ్‌ను కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఏపీఎం శ్యామ్ చెప్పినట్లు వినకుంటే టార్గెట్ చేస్తున్నాడని, మహిళ విఓఏలతో అసభ్యకరంగా ప్రవర్తిస్తూ...దుర్భాశలాడుతున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిసింది. ఇదే విషయమై బుధవారం ఏర్గట్ల మండల సమాఖ్యకు డిపిఎంలు మారుతి, సంధ్యారాణి వచ్చి విచారించినట్లు తెలిసింది. ఇదిలా ఉంటె మహిళా సమాఖ్య సభ్యులకు ధూప్, వత్తులు తయారు చేసే మిషన్‌లకు కమిషన్ తీసుకున్నట్లు తెలిసి"మిషిన్ కు మూడు వేలు"అనే కథనం నవతెలంగాణలో 2023 జులై 17న వచ్చింది. ఇప్పటి వరకు ఆ అంశం పరిష్కారం కాకపోగా, మరోసారి తాజాగా ఏర్గట్ల క్లస్టర్ విఓఏలు ఫిర్యాదు చేయడంతో ఏపీఎంపై జిల్లా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సిందే.

జార్జిరెడ్డి ఆశయాల దారిలో నడవాలి

నవతెలంగాణ-ఆర్మూర్

జార్జి రెడ్డి ఆశయాల దారిలో విద్యార్థులు నడవాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా, పిడిఎస్‌యు నాయకులు అన్నారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి ఐక్యత సంఘం పిడిఎస్‌యు ఏరియా కమిటీ జనరల్ కౌన్సిల్‌ని పట్టణంలోని అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా అధ్యక్షులు జెండా ఆవిష్కరించి, కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వ్యక్తులుగా సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి కిషన్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు ఎం నరేందర్, పార్టీ నాయకులు రాజన్న హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమసమాజం కోసం, శాస్త్రీయ విధానం కోసం, ర్యాగింగ్ కు వ్యతిరేకంగా పోరాడిన కామ్రేడ్ జార్జి రెడ్డి అని అన్నారు. ఆయన ఆశయ సాధనకు విద్యార్థి హక్కులకై పోరాడాలని తెలిపారు. కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి నిఖిల్, కోశాధికారి వినోద్, నాయకులు మమత, సాయి రాజు, రాజు, జంపన్న తదితరులు పాల్గొన్నారు.

సబ్‌స్టేషన్‌లో బ్రేకర్ ప్రారంభం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని మిట్టపల్లి గ్రామంలో గల సబ్ స్టేషన్ లో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రేకర్ ను డిచ్ పల్లి డివిజన్ డి ఈ, ఎడిఈ, ఎస్ఎస్ఐ, లైన్మెన్ తోపాటు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులతో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సబ్ స్టేషన్‌లో బ్రేకర్ ఏర్పాటుచేయడంవల్ల విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు కార్యదర్శి నరేష్ ఎంబడి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణి

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రమైన రెంజల్ గ్రామంలో మాజీ జెడ్పిటిసి నాగభూషణం రెడ్డి ఆధ్వర్యంలో సీఎం సహాయ నిధి చెక్కును గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సగ్గు వెంకటి, సీనియర్ నాయకులు సాయిబాబా గౌడ్, డైరెక్టర్ కురుమే శ్రీనివాస్, మహిళా నాయకురాలు ఇందిరాదేవి, సుక్క గంగాగౌడ్, సోషల్ మీడియా కన్వీనర్ సల్మాన్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలో మొదటిసారిగా పిల్లల మానసిక సమస్యల చెప్పినట్టు వినకపోవడం, మొండితనం, చెడు అలవాట్లు, బద్ధకం, మొబైల్ వ్యసనం, చెప్పింది సరిగా అర్థం కాకపోవడం పరిష్కారం కోసం అవగాహన కోసం పాఠశాల యాజమాన్యం ప్రముఖ సైకాలజిస్ట్ అడ్డిగ శ్రీనివాస్ అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు పాఠశాల యాజమాన్యం గురువారం తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ వినియోగించుకావాలని పాఠశాల యజమాన్యం కోరారు.

రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను విజయవంతం చేయండి

- పీడీఎస్‌యు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఫిబ్రవరి 4, 5 తేదీల్లో భద్రాచలం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నిర్వహించే పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌ను జయప్రదం చేయాలని తెలంగాణ యూనివర్సిటీ ఆర్ట్స్, సైన్స్ కళాశాల ముందు గురువారం వాల్ పోస్టర్స్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం. నరేందర్, డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ.. దేశంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్య రంగా అభివృద్ధిని పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 7500 కోట్ల రూపాయల స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయలేదన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ, యుజిసి అధికారులు రాష్ట్రాల్లోని ప్రభుత్వ యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీసే సంస్కరణలు తీసుకు వస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో రూల్ ఆఫ్ రిజర్వేషన్స్ పాటించడంలేదని తెలిపారు. విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను శాశ్వత ప్రతిపాదన భర్తీ చేయాలని, పీహెచ్డీ అడ్మిషన్ పొందిన పరిశోధక విద్యార్థులందరికీ ఫెలోషిప్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్య రంగంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువస్తున్న విద్యార్థి వ్యతిరేక సంస్కరణలపై రాష్ట్ర జనరల్ కౌన్సిల్లో విద్యార్థి ప్రతినిధుల సమక్షంలో సమగ్రంగా చర్చించి కార్యాచరణను ప్రకటించటం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పి.డి.ఎస్.యు. నిజామబాద్ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్. అనిల్ కుమార్, కోశాధికారి నిఖిల్, జిల్లా నాయకులు వినోద్, నాగేష్, సునీల్, సంతోష్, ప్రసాద్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

కారు ఆటో ఢీ

- ఆటో డ్రైవర్ మృతి
- పలువురికి గాయాలు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



ప్రమాద స్థలంలో బోల్తాపడిన ఆటో

కారు ఆటో ఢీ ఆటో డ్రైవర్ మృతి చెందగా పలువురికి గాయాలైనట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన బోండ్ల చిన్నయ్య (50) గురువారం ఆటోలో ప్యాసింజర్స్‌ను ఎక్కించుకొని ఆర్మూర్ వైపు నుండి పడకల్ గ్రామానికి వస్తున్నాడు. అర్గుల్ గ్రామ శివారులోని కోల్డ్ స్టోరేజ్ వద్ద వెనుక నుండి వస్తున్న కారు ఢీకొట్టడంతో ఆటో బోల్తాపడంది. డ్రైవర్ చిన్నయ్యకు, ప్రయాణికులకు గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం ఆర్మూర్ ప్రభుత్వ దవాఖానాకు తరలించగా అక్కడ డ్రైవర్ బోండ్ల చిన్నయ్య చనిపోయినాడు.

జీజీహెచ్‌ను వెయ్యి పడకలకు పెంచాలి

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఏఐటీయూసీ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో పెరుగుతున్న ఓపి, ఐపిలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని జిజిహెచ్‌ను వెయ్యి పడకలకు పెంచాలని ప్రభుత్వాన్ని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ కోరారు. జిజిహెచ్ ఏడవ అంతస్తు కాన్ఫరెన్స్ హాల్లో గురవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) జనరల్ బాడీ సమావేశం పి.సుధాకర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఎండి.యూసుఫ్, జిజిహెచ్ సూపరింటెంట్ శ్రీనివాస్, జిఎంసి వైస్ ప్రిన్సిపల్ జలగం తిరుపతిరావు మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న అధికారులు, సిబ్బంది కలిసి పనిచేసి ఆసుపత్రికి మంచి గుర్తింపు తేవాలని కోరారు. ఆస్పత్రిలో పడకల సంఖ్య వెయ్యి పడకలకు పెంచే విధంగా నూతనంగా బాధ్యతలు తీసుకున్న సూపరింటెంట్ పేద ప్రజల తరపున ప్రభుత్వానికి విన్నవించాలని యూసుఫ్ కోరారు. వీటితోపాటు పెరిగిన ధరలకు అనుగుణంగా జీజీహెచ్‌లో పనిచేస్తున్న కార్మికుల వేతనాలు పెంచాలని లేనిచో ఉద్యమాలు నిర్వహించక తప్పదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటుచేసిన మినిమం వెజ్ బోర్డులో నూతనంగా ఎన్నికైన యూసఫ్‌ను కార్మికులు శాలువాలతో సన్మానించారు. సమావేశంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వై.ఓమయ్య ప్రసంగించారు ఈ సమావేశంలో యూనియన్ నాయకులు హైమది, భాగ్యలక్ష్మి, స్వరూప, కవిత, వెంకట్, వెంకటేష్, రాధాకుమార్, రాజు, కార్మికులు పాల్గొన్నారు.

దూపల్లిలో విద్యుత్ అధికారుల పొలంబాట



నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులు పొలంబాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. రైతులకు నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు వారు అన్ని విధాల తమ సహాయ సహకారాలు అందజేస్తామని రైతులకు సూచించారు. కార్యక్రమంలో టెక్నికల్ డిఈ రమేష్, ఏడి ప్రభాకర్, ఏఈలు భూమేష్, అజార్, లైన్మెన్ శ్రీనివాస్, అసిస్టెంట్ లైన్మెన్ మగ్దూం, విద్యాసాగర్, రైతులు పాల్గొన్నారు.

విత్తన శుద్ధిపై రైతులకు అవగాహన



నవతెలంగాణ-మద్నూర్

రైతులు పండించిన శనగ పంట ఒక సంవత్సరం విత్తనానికి పని చేస్తుందని నేషనల్ సీడ్ కంపెనీ హైదరాబాద్ జనరల్ మేనేజర్ శరత్ బాబు తెలిపారు. గురువారం మండలంలోని మేనూర్ గ్రామ శివారులో శనగ పంట చేనులో విత్తన శుద్ధిపై రైతులకు ఎఫ్‌పిఓ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ అవగాహన సదస్సుకుమండల వ్యవసాయాధికారి రాజు, ఎఫ్‌పిఓ చైర్మన్ చాట్ల గోపాల్ కమిటీ సభ్యులు వ్యవసాయ రైతులు ముఖ్యంగా మహిళలు పాల్గొన్నారు. విత్తన శుద్ధిపై నేషనల్ సీడ్ కంపెనీ జనరల్ మేనేజర్ అవగాహన కల్పించారు.

420 రోజులైనా 420 హామీలు నెరవేరలే

- బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు
- మహాత్మా గాంధీ విగ్రహాలకు వినతి

నవతెలంగాణ-విలేకరుల బృందం

కాంగ్రెస్ ప్రభుత్వం 420హామీలు ఇచ్చి 420రోజులైన నెరవేరలేదని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు పేర్కొన్నాయి. జిల్లాలోని పలుమండలాల్లో బీఆర్ఎస్ నాయకులు గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీ విగ్రహాలకు గురువారం వినతిపత్రాలు అందజేసి నిరసన తెలిపారు.

ఏర్గట్ల : మండలంలో అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మహాత్మా గాంధీ విగ్రహాలకు వినతిపత్రం అందించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షులు పూర్ణానందం మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం 420 హామీలు ఇచ్చి, 420 రోజులు అవుతుందని, ఇప్పటికైనా ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని తెలిపారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముప్కాల్ : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 420 హామీలతో అధికారంలోకి వచ్చి నేటికి 420 రోజులు అవుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందిందని పార్టీ సీనియర్ నాయకులు బద్దం నర్సారెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. లేనియెడల ప్రజల తరుపున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని తెలిపారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు గద్దల సాయిలు, మునిరోద్దీన్, జక్కుల శ్రీనివాస్, పి.శ్రీనివాస్, గంగారెడ్డి, లింగపురం శ్రీనివాస్, గొర్రె రాములు, గొర్రె చిన్న రాజన్న, తదితరులు పాల్గొన్నారు.



ఏర్గట్ల : గాంధీ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కమ్మర్‌పల్లి : కమ్మర్‌పల్లి, వేల్పూర్ మండలాల్లో మహాత్మా గాంధీ విగ్రహాల వద్ద బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. గాంధీ విగ్రహాలకు పూలమాల వేసి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్ మాట్లాడుతూ.. ఈ దుష్ట దౌర్జన్య అబద్దాల రేవంత్‌రెడ్డి ప్రభుత్వం 420 హామీలిచ్చి 420 రోజులు పూర్తయిన సందర్భంగా పూర్తిగా అమలు చేయకపోవడంతో గాంధీ విగ్రహాలకు వినతి పత్రాలు అందించి నిరసన తెలిపామన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిపించి, జ్ఞానోదయం కలిగించి ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేలా చూడాలని మహాత్మా గాంధీని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఆర్మూర్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే ఇక యుద్ధమేనని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని గాంధీ విగ్రహాన్ని వినతి పత్రం అందజేసి తమ నిరసనను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పూజా నరేందర్, మాజీ జెడ్పిటిసి మెట్టు సంతోష్, పోల సుధాకర్, గంగాధర్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ : మండలంలోని కిసాన్‌నగర్‌లో బీఆర్ఎస్ నాయకులు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి వినతి పత్రం సమర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేయడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా హామీలు అమలు చేసేలా చూడాలని గాంధీ మహాత్ముడి విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు శరత్, మాజీ సర్పంచ్ దాసరి వెంకటేష్, మాజీ ఎంపీటీసీ రామరాజు గౌడ్ పాల్గొన్నారు.

బాల్కొండ : కాంగ్రెస్ పార్టీ బూటకపు హామీలతో తెలంగాణ ప్రజలను మోసం చేసిందని బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గురువారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను 100 రోజుల్లో నెరవేరుస్తామని చెప్పి ఇప్పుడు అధికారంలోకి వచ్చి 420 రోజులైనా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. హామీలు నెరవేర్చే వరకు ప్రజల తరపున బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి, మాజీ జెడ్పిటిసి దాసరి లావణ్య వెంకటేష్, బీఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు గాండ్ల రాజేష్, సూరజ్‌రెడ్డి, సాగర్ యాదవ్, కన్న పోశెట్టి, ఫయాజ్ అలీ, ఇఫ్తేఖార్, రామరాజు గౌడ్, బాలరాజ్, శరత్, ప్రసాద్ గౌడ్, గోవర్ధన్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలలోని ముస్తాపూర్ తండాకు చెందిన సభావత్ మోహన్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. గురువారం బాధిత కుటుంబాన్ని ఎమ్మెల్యే మదన్‌మోహన్ పరామర్శించి తల్లిదండ్రులను ఓదార్చారు. అన్ని విధాలుగా ఆదుకుంటానని కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఇంటికి పెద్ద దిక్కు మృతి చెందడంతో కలత చెందవద్దన్నారు. ఆయన వెంట లింగంపేట్ మండల అధ్యక్షులు బుర్ర నారా గౌడ్, మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్, లింగంపేట్ టౌన్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు ఎల్లమయ్య, అశోక్ నాగరాజ్, అట్టెం శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

నేడు రామారెడ్డిలో మార్కండేయ జయంతి వేడుకలు

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలో నేడు గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో భక్త మార్కండేయ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు కార్యవర్గ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 5 గంటలకు సుప్రభాతంతో ప్రారంభమై ప్రార్థన గీతం, జెండా ఆవిష్కరణ, ప్రధాన వీధిలో మార్కండేయ శోభయాత్ర, మధ్యాహ్నం అన్న దానం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధ్యక్షులు దోమల శ్రీధర్ తెలిపారు.

ఖర్గే దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-మద్నూర్

కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే దిష్టిబొమ్మను మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంతంలో బీజేపీ నాయకులు దహనం చేశారు. హిందువుల మనోభావాలను దెబ్బతీశారని ఆరోపించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు తేప్పావార్ తుకారం, డిస్ట్రిక్ సెక్రెటరీ కృష్ణ పటేల్, ఓబీసీ జుక్కల్ కాన్స్టెన్సీ కన్వీనర్ సంతోష్ తులవార్, సింగిల్ విండో డైరెక్టర్ బాలకిషన్, కంచన్ యాదవ్ రావు, మండల యూత్ ప్రెసిడెంట్ గడ్డివార్ తుకారాం, శంకు రాజన్న, గోపన్ శివాజీ, రాజు తమ్మివార్, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పోషకాహార లోపంపై నేడు వివోఏలకు శిక్షణ

నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్రంలోని మండల మహిళా సమైక్య కార్యాలయంలో వివోఏలకు శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు మండల ఏపిఎం రవీందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ తరగతులు పిల్లలకు పోషకాహార లోపం నివారణ గురించి ఉంటుందని పేర్కొన్నారు. ఈ శిక్షణకు మండలంలోని వివోఏలు అందరూ తప్పక హాజరు కావాలని తెలిపారు.

ఎంపీపీఎస్‌లో బోధన పరిశీలించిన ఎంఈఓ

నవతెలంగాణ-రాజంపేట్ (భిక్కనూర్)

రాజంపేట మండలంలోని బసవన్న పల్లి గ్రామంలో ఉన్నా ఎంపీపీఎస్ పాఠశాలను ఎంఈఓ పూర్ణచందర్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఉపాధ్యాయుల విద్యా బోధన, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం ఆర్గొండ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కుష్టు వ్యాధి గురించి వైద్యులు రాజశేఖర్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

అలవి గాని హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది

నవతెలంగాణ-రామారెడ్డి

కాంగ్రెస్ పార్టీ 2023లో అలవి గాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేస్తుందని మాజీ ఎంపీపీ నారెడ్డి దశరథ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు పోసానిపేటలో గాంధీ విగ్రహానికి వినతి పత్రాలను అందజేసి నిరసన చేపట్టారు. కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు పడిగల శ్రీనివాస్, నాయకులు పోతునూరి ప్రసాద్, భానూరి నర్సారెడ్డి, కుషాంగి రాజనర్సు, పాల మల్లేష్, కడెం శ్రీకాంత్, జంగం లింగం, లింబాద్రి నాయక్, సంతోష్ రెడ్డి, హరిచంద్ర నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ జాతీయ సమావేశాల పోస్టర్ల ఆవిష్కరణ

నవతెలంగాణ-బోధన్

ఫిబ్రవరి 9,10 తేదీల్లో హైదరాబాద్‌లో జరగనున్న ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాల పోస్టర్లను పట్టణంలోని పీఆర్టీయూ భవన్‌లో డివిజన్ ఇంచార్జి అంజలి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ నిర్వహిస్తున్న ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాలకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కార్తీక్, శివాజీ, అజయ్, పాల్గొన్నారు.

శ్రీ చైతన్య విద్యానికేతన్‌లో సైన్స్ ఫెయిర్



సైన్స్ ఫేయిర్‌లో పాల్గొన్న విద్యార్థులు

నవతెలంగాణ-భిక్కనూర్

మండల కేంద్రంలోని శ్రీ చైతన్య విద్యానికేతన్ పాఠశాలలో గురువారం సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సాంకేతిక నైపుణ్యాలను వెలికి తీసి వారి ప్రతిభకు పదును పెట్టడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహద పడుతాయన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ రేణు కుమార్, ప్రిన్సిపల్ అశోక్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులు తయారు చేసిన సాంకేతిక సాంస్కృతిక పర్యావరణ ప్రాజెక్టులను తయారు చేయడానికి విద్యార్థులు చాలా కష్టపడ్డారని, విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, ఎంఈఓ రాజా గంగారెడ్డి, సిఐ సంపత్ కుమార్, ఎస్సై ఆంజనేయులు, టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇంద్రకరణ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమ్ రెడ్డి, సీనియర్ అడ్వకేట్లు బిక్షపతి, నంద రమేష్, శ్రీధర్, రాజబాబు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహారెడ్డి, లింబాద్రి, వెంకటేష్, అంకం రాజు, రవీందర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన ఆర్కిడ్స్ విద్యార్థులు

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లాలోని ఆర్కిడ్స్ పాఠశాల నుండి రాష్ట్రస్థాయి రగ్బీ ఐదుగురు విద్యార్థు లు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్,ప్రిన్సిపాల్ గోవర్ధన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపికైన వారిలో అవినాష్, అమర్జె, దీప్తి, మధుప్రియ, బిందు శ్రీ ఉన్నారన్నారు. క్రీడల పట్ల విద్యార్థులకు అవగాహనను కల్పిస్తూ వారిని ప్రోత్సహిస్తున్నామని, ఇలాంటి అవకాశం ప్రతి విద్యార్థి పొందాలని ఆకాంక్షించారు. ఎంపికైన విద్యార్థులను జ్ఞాపికలతో అభినందించారు. ఈ కార్మక్రమంలో జైపాల్ రెడ్డి, డైరెక్టర్ సదాశివరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ భూలక్ష్మి, పి.ఇ.టి లు సంతోష్ కుమార్, సరిత, సతీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

రెడ్డిపేట్‌లో పశువైద్య శిబిరం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని రెడ్డి పేటలో గురువారం పశు సంవర్ధక శాఖ ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని మండల వైద్యాధికారి రామచంద్రర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రామచంద్ర మాట్లాడుతూ పాడి పశువులు 15 నెలలకు ఒక ఈత ఈనెల ప్రణాళికతో ఉండాలని సూచించారు. 15 సాధారణ చికిత్సలు, 55 గర్భకోశ వ్యాధులు చికిత్సలు, నాలుగు కృత్రిమ గర్భధారణలు, 15 దూడలకు నట్టల నివారణ మందులను అందజేసినట్లు రామచందర్ తెలిపారు. కార్యక్రమంలో స్థానిక వి ఎల్ వో శ్రీనివాసరావు, జె వి ఓ లు కొండల్ రెడ్డి, నారాయణ, వి ఏ రమేష్, సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



నిజామాబాద్ సిటీ: మౌనం పాటిస్తున్న అధికారులు



కంఠేశ్వర్ : మాట్లాడుతున్న సుడా చైర్మన్ కేశవేణు



ఆర్మూర్‌లో...

స్వాతంత్ర్య అమరవీరులకు ఘన నివాళులు

- ఐడీఓసీలో సంస్మరణ దినోత్సవం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన త్యాగధనులను స్మరించుకుంటూ జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతిని పురస్కరించుకుని సమీకత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు నేతత్వంలో సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొని స్వాతంత్రోద్యమ అమరులకు శ్రద్ధాంజలి ఘటించారు. అమరుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తామనే సంకల్పాన్ని చాటుతూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కంఠేశ్వర్ : నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో అదనపు డిప్యూటి కమిషనర్ ఆఫ్ పోలీస్ (అడ్మిన్) జి.బస్వారెడ్డి ఆధ్వర్యంలో గురువారం రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం మహనీయులు తమ అమూల్యమైన ప్రాణాలను సైతం పణంగా పెట్టి, పోరాడి ప్రాణ త్యాగం చేసి అసువులు బాసిన అమరవీరుల జ్ఞాపకార్థం మౌనం పాటించామని తెలిపారు. కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్‌లు, శంకర్, అమీద్ అబ్దుల్ బషీర్, వనజ రాణి, పోలీస్ కార్యాలయం సిబ్బంది, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది, సిసిఆర్‌బి, సిఐఎస్‌ఐ, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్, స్పెషల్ పార్టీ, మహిళా సిబ్బంది, హెూమ్ గార్డ్ సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.

బాల్కొండ : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని హై స్కూల్ గ్రౌండ్‌లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటేష్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, వేల్పూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇమ్రాన్ ఖాన్, కిషన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తౌటు అరవింద్, మైనారిటీ మండల అధ్యక్షుడు జావిద్, నాయకులు యూనుస్, షేక్ వహాబ్, మజార్, పెసరి వివేక్ విక్కీ, మేక సతీష్, తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి : మండల కేంద్రంలోని గాంధీనగర్‌లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుంకేట రవి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి గాంధీజీ చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆర్మూర్ : లయన్స్ క్లబ్ ఆఫ్ నవనాథపురం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యక్షులు చెరుకు పథ్వీరాజ్, కోశాధికారి నారాయణ గౌడ్, అంబల్ల తిరుపతి, శశిధర్ రెడ్డి, విజయనంద్ పాల్గొన్నారు.

జీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో...

మహాత్మా గాంధీ వర్ధంతి పురస్కరించుకొని పట్టణంలోని జంబి హనుమాన్ కాంప్లెక్స్‌లో గాంధీ విగ్రహానికి జీజీ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ నివేదన్ గుజరాతి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాంధీ సత్యం, అహింస అనే మార్గలా ద్వారా యావత్తు ప్రపంచానికి మార్గదర్శకుడు అయ్యారని తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు గిరిబాబు డీజే, సంజయ్ డీజే, శ్రీనివాస్ డీజే, కాశీనాథ్ పాల్గొన్నారు.

మున్సిపల్ పరిధిలో...

మున్సిపల్ పరిధిలోని పెర్కిట్‌లో గాంధీ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

కంఠేశ్వర్ : మహాత్మా గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని సుడా చైర్మన్ కేశవేణు అన్నారు. గురువారం భారత జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ భవన్ నందు గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి, అనంతరం గాంధీ చౌక్ వద్ద గల గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేశవేణు మాట్లాడుతూ.. శాంతియుతంగా దేశానికి స్వాతంత్ర్యం తీసుకు వచ్చిన మహెూన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అన్నారు. మహాత్మ గాంధీ జీవిత చరిత్రను కనుమరుగు చేసే విధంగా ప్రస్తుతం దేశంలో బిజెపి ప్రభుత్వం చూస్తుందని తెలిపారు. పుస్తకాల నుంచి మహాత్మా గాంధీ జీవిత చరిత్రను తీసేసి ప్రయత్నం చేస్తున్నారని, మహాత్మా గాంధీ జీవితం ఎంతో స్ఫూర్తిదాయకం అన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలాలు కలిగిన గాడ్సే మహాత్మా గాంధీని చంపితే బిజెపి గాడ్సేను గొప్ప వ్యక్తిగా చిత్రీకరిస్తూ మహాత్మా గాంధీ కీర్తిని తగ్గించే ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. మహాత్మా గాంధీ ఆలోచనలు, ఆయన చేసిన సేవలు, మంచి పనులు ఎన్నటికీ దేశ ప్రజలు మరిచిపోరన్నారు. దేశ యువకులు మహాత్మా గాంధీ ఆలోచనలను అందిపుచ్చుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు వేణు రాజ్, జిల్లా సేవదళ అధ్యక్షులు సంతోష్, జిల్లా ఫిషర్మెన్ చైర్మన్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఈసా, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, నగర ఎస్టీ అధ్యక్షులు జాదవ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ సాయిలు, అవీన్, మహిళా కాంగ్రెస్ నాయకులు పోల ఉష, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో హెడ్ కానిస్టేబుల్ మృతి

- నివాళి అర్పించిన బెటాలియన్ సిబ్బంది

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి 7వ బెటాలియన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్‌కాని స్టేబుల్ ఆజ్మీరా కల్యాణ్‌కుమార్ 29న రాత్రి విధుల కోసం నిజామాబాద్ నుండి డిచ్‌పల్లి బెటాలియన్‌కు వస్తున్న క్రమంలో నిజామాబాద్ బైపాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ వెనుక నుండి ఢీ కొనడంతో మృతి చెందారు. హెడ్కానిస్టేబుల్ కళ్యాణ్ మృతి పట్ల బెటాలియన్ కమాండెంట్ పి.సత్యనారాయణ సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. కళ్యాణ్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి కుటుంబానికి అన్ని విధాలా ఆదుకుంటామని కమాండెంట్ తెలిపారు. కళ్యాణ్ పార్థివదేహానికి బెటాలియన్ అధికారులు సిబ్బంది మెయిన్ గేటు వద్ద నివాళు లర్పించారు.

విద్యుత్ కనెక్షన్ కోసం ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

నవతెలంగాణ-తాడ్వాయి



ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

దళితుల భూములకు విద్యుత్ కనెక్షన్ కల్పించాలని కోరుతూ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మద్దెల భాగయ్య ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ను కలిసినట్లు తాడ్వాయి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గైనీ శివాజీ తెలిపారు. నియోజకవర్గంలో గత ప్రభుత్వంపది సంవత్సరాల క్రితం ఎల్‌పిఎస్ పథకం కింద భూములు పంపిణీ చేశారని పంటలకు విద్యుత్ కలెక్షన్ ఇప్పించలేదని పంటలకు నీరు లేక నష్టపోతున్నామని ఎమ్మెల్యే మదన్మోహన్ రావు దృష్టి తీసుకుపోగా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి త్వరలోనే కనెక్షన్ ఇవ్వనున్నట్లు హామీ ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో మొద్దు నరేష్, చిట్టె పు గంగారెడ్డి, గైని స్వామి, బాల సాయిలు, రమేష్, రాజు, గంగయ్య తదితరులున్నారు.

సీఎం సహాయ నిధి చెక్కు పంపిణీ

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కూనేపల్లి గ్రామంలో సీఎం సహాయనిధి చెక్కును అందజేసినట్టు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నీరెడి సాయిలు తెలిపారు. గ్రామానికి చెందిన గైని వేణు అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా రూ.32 వేల చెక్కును అందజేసినట్టు ఆయన పేర్కొన్నారు.

జీపీ రికార్డులు పరిశీలన

నవతెలంగాణ-రాజంపేట్ (భిక్కనూర్)

రాజంపేట్ మండలంలోని ఆరేపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ రికార్డులను ఎంపీడీవో రఘురాం పరిశీలించారు. 100 శాతం ఇంటి పన్నులు వసూలు చేయాలని, గ్రామంలోని సమస్యలు గుర్తించి ఎప్పటికప్పుడు పరిష్కారం చేయాలని పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్‌కు సూచించారు. అనంతరం పారిశుద్ధ పనులు, నర్సరీ లోని మొక్కలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.